కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 9, అక్టోబర్ 2023 16 పేజీలు

## ఆధ్యాత్మిక, అభివృద్ధి, ఆహ్లాదానికి కేరాఫ్‌గా కరీంనగర్



2లో...

కాంగ్రెస్ ఓటు బ్యాంకు..

## కాంగ్రెస్‌కే..?



## త్రిముఖ పోరులో..

# గెలుపెవరది..?

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ పాత జిల్లా పరిధిలో ఉన్న 13 శాసనసభ నియోజకవర్గాల్లో కొద్ది రోజుల్లో జరుగనున్న అసెంబ్లీ సాధరణ ఎన్నికల్లో జిల్లాలోని అందరి దృష్టి హుజురాబాద్ నియోజకవర్గంపైనే ఉంది. పూర్వ హుజురాబాద్, పూర్వ కమలాపూర్ నియోజకవర్గాల చరిత్రను తిరగేసి చూస్తే 1984 నుండి కాంగ్రెస్ పార్టీ గెలిచిన దాఖలాలు లేవు. 1989లో దివంగత పార్లమెంట్ సభ్యుడు సింగపూరం రాజేశ్వర్‌రావు (కాంగ్రెస్), దుగ్గిరాల వెంకట్‌రావు (టిడిపి), కేతిరి సాయిరెడ్డి (ఇండిపెండెట్) ఆనాడు త్రిముఖ పోటీలో హోరాహోరి పోరాడగా, స్వతంత్ర్య అభ్యర్థి సాయిరెడ్డి గెలుపొందారు.

హుజురాబాద్ నియోజకవర్గంలో ఆనాటి నుండి మొన్నటి 2021 శాసనసభ ఉప ఎన్నిక వరకు హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు 30వేల-40వేల ఓటు బ్యాంకు ఉంది. అలాంటిది 2021 అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు పూర్తి స్థాయిలో ఈటల రాజేందర్‌కు బదిలీ అయిందని రాజకీయ విశ్లేషకుల వాదన.

2లో...

2 లో..

గాలి మోటార్ల మాట

## గాలిలో కలిసినట్లేనా ?




2వ పేజీలో...

### కలగానే మిగిలిన బసంతనగర్ విమానాశ్రయం

### టిడిపి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో నడిచిన వాయుదూత్ సర్వీస్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలోని బసంతనగర్ విమానాశ్రయం మాట కార్యరూపం దాల్చడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరి కారణంగా ఈ గాలి మోటార్ల మాట గాలిలోనే కలిసిపోయినట్లు కనిపిస్తుంది.

## కోరుట్ల ఆర్టీసీ డిపోలో

# అగ్నిప్రమాదం



ప్రమాదంలో దగ్ధమైన ఆర్టీసీ బస్సు

రూ. 55 లక్షల బస్సు.. 3లక్షల ఫర్నిచర్ దగ్ధం

నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫైర్ సిబ్బంది

2 లో..

**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ల ఆర్టీసీ డిపోలో రాజధాని బస్సులో షాట్ సర్క్యూట్ కారణంతో మంటలు రాజుకొని ఆర్టీసీ బస్సు పూర్తిగా దగ్ధమైన సంఘటన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. డిపో మేనేజర్ విజయమాధురి వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి కోరుట్లకు వచ్చిన రాజధాని (ఏసీ) టీఎస్ 21జెడ్ 0074నెంబర్ గల ఆర్టీసీ బస్సు డిపోకు చేరుకుంది.

## ఎలగందల్ ఖిల్లాలో

# మెగా శ్రమదానం



శ్రమదానంతో ఎలగందుల ఖిల్లా రూపురేఖలు తిరిగి సంతరించుకునేలా చేశారు

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

# త్రిముఖ పోరులో.. గెలుపెవరది..?

మొదటి పేజీ తురువాయి..

రేపు జరుగనున్న హుజురాబాద్ శాసనసభ ఎన్నికలలో ప్రముఖంగా త్రిముఖ పోరు జరుగనుంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, బిజెపి పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లు ఢీ అంటే ఢీ అంటూ.. నువ్వా..? నేనా..! అనే స్థాయిలో రాజకీయాలు నడుస్తున్న తరుణంలో కాంగ్రెస్ అతిపెద్ద కుటుంబంలో కెల్లి సింగపూర్ రాజేశ్వర్‌రావు కుమారుడు శ్రీనివాస్‌రావు కొడుకైన ఒడితల ప్రణవ్‌బాబు కాంగ్రెస్ పార్టీలోకి అరంగేట్రం చేయడం ఒక్కసారిగా నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కిపోయాయి. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీకి ఈ నియోజకవర్గంలో ఉన్న ఓటు బ్యాంకు యధావిధాగా కాంగ్రెస్‌కే వస్తుందని రాజకీయ పరిశీలకులు వాపోతున్నారు. ఒడితల ప్రణవ్‌బాబు గత నెలరోజులుగా నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సింగిల్‌విండోల అధ్యక్షులు, సర్పంచులు, రెండు వందల మందికి పైగా మూడు రాజకీయ పార్టీలకు చెందిన సోకాల్డ్ రాజకీయ నేతలతో అత్యంత గోప్యంగా మంతనాలు జరిపినట్లు వారి భరోసా మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గత 5 దశాబ్దాలుగా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకత్వ లోపంతో సన్నగిల్లిపోయిందని, 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డి పోటీచేసి, అప్పటి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు గట్టి పోటి ఇచ్చి 60వేల పై చిలుకు ఓట్లను కాంగ్రెస్ అభ్యర్థి తెచ్చుకున్నాడు. 2021 ఆక్టోబర్‌లో అనేక కారణాల వల్ల ఈటల రాజేందర్ బిజెపి పార్టీలో చేరి తన పదవికి రాజీనామా చేయడంతో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఈ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌పై, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా విధ్యార్థి సంఘ నాయకుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌ను పోటీలో దింపగా, కాంగ్రెస్ పార్టీ నుండి బల్మూరి వెంకట్ (నాన్‌లోకల్) పోటీ చేసారు. 30-40 వేలు ఉన్న కాంగ్రెస్ నిఖార్సైన ఓట్లు, నాన్‌లోకల్ అభ్యర్థి కావడంతో ప్రజలు ఆధారించకపోవడంతో కేవలం 3వేల ఓట్లు వచ్చాయి. దీనికి తోడు అధికార బిఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలను హుజురాబాద్‌లో దింపడం, ప్రలోభాలకు గురిచేస్తున్నారన్న అపవాదులు రావడంతో అయ్యో పాపం అంటూ ఈ ప్రాంతంలో ఊహించినంత బలంలేని బిజెపి పార్టీ కేవలం ఈటల రాజేందర్‌పై ఉన్న సానుభూతి వల్లనే గెలుపొందారని రాజకీయ విశ్లేషకులు బాహటంగా వాపోతున్నారు. రేపు జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఓట్లు కాంగ్రెస్‌కే పడుతాయని, బిజెపికి ఓట్ల శాతం తగ్గుతుందని పలువురు విశ్లేషకులు వాపోతున్నారు. ఈటల రాజేందర్ 2021 ఆక్టోబర్ నెలలో జరిగిన ఉప ఎన్నిక తర్వాత రాజకీయ సంక్షోభాలు ఆయన ఎన్నో ఎదుర్కొని భారతీయ జనతా పార్టీలో క్రీయశీల ఎన్నికల కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్నాడు. నియోజకవర్గంపై గతంలో మాదిరిగా ఎక్కువ ఫోకస్ పెట్టలేకపోతున్నడన్న అపవాదులు వినిపిస్తున్నాయి. రెండు సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి మధ్యన పరోక్షంగా సభలలో, సమావేశాలలో, ప్రెస్‌మీటలలో ఒకరిపై ఒకరు ఎన్నో రాళ్లు విసిరుకున్నారు. ఈ ఇద్దరి మధ్యన బలమైన కుటుంబం నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, పిన్న వయస్కుడు అయిన ఒడితల ప్రణవ్‌బాబును నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నేతలు స్లోకార్డు లీడర్స్, యువకులు, ప్రజలు, తక్కువగా అంచనాలు వేయడం లేదు. ఈ ముగ్గురు అభ్యర్థులు అతిరథ మహారథులు కావడంతో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు రాజకీయాల పట్ల మరింత ఆసక్తి పెరిగింది. మరో వారం, 10రోజులలో హుజురాబాద్ నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, స్లోకార్డు లీడర్స్, కాంగ్రెస్ పార్టీలోకి పోతారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. దీనికి తోడు గత రెండు రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఇంటలిజెన్స్ పోలీస్ వర్గాలు గ్రామాల వారిగా ఏ ఏ వ్యక్తులు, ఏ రాజకీయ పార్టీలలో కొనసాగుతున్నారు. ఎవరు రేపు ఏ పార్టీలోకి మారనున్నారు. అన్న అంశంలపై నిఘా వర్గాలు వాడిగా, వేడిగా సమాచారం సేకరిస్తున్నారు. ఈ త్రిముఖ పోటీలో గెలుపవరిది..? రెండోవ స్థానం ఎవరిది..? మూడో స్థానంలో ఉండిపోయే ఆ నేత ఎవరు...? అన్న అంశంపై ప్రజలు పట్టణాలలో, గ్రామాలలో తర్జనలు, భర్జనలు జరుపుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఎవరు ఏ గట్టున ఉంటారో.. ఈ గట్టున ఉంటారో.. ప్రజలు ఏ బలగమో.. నాయకులకు తెలిసిపోతుంది. ఈ ప్రాంతంలోని బిఎస్పి పార్టీ ఏ మేరకు ఓట్లను చీల్చనుందో.. టిడిపి పార్టీ ఎవరికి చేయుతనిస్తుందో.. వామపక్షాలు ఎంత మేరకు రాజకీయాలను ప్రభావితం చేస్తాయో.. వేచి చూడాల్సిందే..

## గాలి మోటార్ల మాట గాలిలో కలిసినట్లేనా ?

మొదటి పేజీ తురువాయి..

రామగుండం నియోజక వర్గంపాలకుర్తి మండలంలోని బసంతనగర్ (కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ)లో దాదాపు నాలుగైదు దశాబ్ధాల క్రితం సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు ఆ ఫ్యాక్టరీ అధినేత బికె బిర్లా వారు ఈ ఫ్యాక్టరీని సందర్శించిన సందర్భంలో తక్కలపల్లి, ఈసాల తక్కల్లపల్లి గ్రామ శివారులో సుమారు 150 నుంచి 300 ఎకరాల్లో తాత్కాలికంగా ఒక హెలిప్యాడ్ నిర్మాణం చేశారు. ఆ తరువాత ఈ ప్రాంత అవసరాల దృష్ట్యా ఈ హెలిప్యాడ్ కొన్ని సందర్భాలలో ఉపయోగించారు. ఇటీవల కాలంలో మాత్రం ఈ హెలిప్యాడ్ ఉపయోగంలో లేదని చెప్పవచ్చు. దాదాపు మూడు దశాబ్ధాల క్రితం అప్పటి భారత ఎరువుల కర్మాగారంలో జరిగిన ఘోర ప్రమాదం సంభవించిన సందర్భంలో అప్పటి కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జక్కర్ సందర్శించిన సందర్భంలో ఈ హెలిప్యాడ్ వినియోగించుకున్నారు. అంతకు ముందు 1982వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొంత కాలం ఈ హెలిప్యాడ్‌ను అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు హయాంలో ఈ హెలిప్యాడ్ ఉపయోగంలోకి వచ్చింది. కొంత కాలం హైదరాబాద్ వయా మామునూర్ హెలిప్యాడ్ ద్వారా ఈ బసంతనగర్ నుంచి వాయుదూత్ పేరుతో కొంత కాలం ఒక సర్వీసు నడిచింది. ఆ తరువాత ఆగిపోయిన వాయుదూత్ మళ్లీ ఇరిగి ప్రారంభం కాలేదు. ఈ ప్రాంతం ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వహిస్తున్న నిర్లక్ష్యం వల్ల బసంతనగర్ విమానాశ్రయం మరుగనపడింది.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో నూతనంగా మరో మూడు విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు. కానీ ఆ ప్రకటన కొంత కాలంలో కేంద్ర ప్రభుత్వం, విమానశ్రయం సంస్థ నుంచి కొంత పనులు జరిగినట్లు కనిపించినప్పటికీ తరువాత ముందుకు సాగలేదు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం ఇక్కడి కలెక్టర్లు భూమి సేకరణ జరిగినప్పటికీ పురోగతి సాధించలేదు. కనీసం వాయుదూత్ సర్వీసులు కూడా పునరుదర్ధరణ జరుగలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో నడిచిన వాయు దూత్ సర్వీస్ పునరుద్ధరణ జరిగిన కొంత పురోగతి సాధించిన ఘనత ఉండేదని కొందరు భావిస్తున్నారు.

## ఆధ్యాత్మిక, అభివృద్ధి, ఆహ్లాదానికి కేరాఫ్‌గా కరీంనగర్

మొదటి పేజీ తురువాయి..

**- కేబుల్ బ్రిడ్జిపై ప్రజలకు ఆరోగ్యం, ఫిట్నెస్‌పై అవగాహన మారథాన్**

**- భవిష్యత్ తరాలకు అద్భుత నగరాన్ని అందిస్తా - మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన దశాద్ది కాలంలోనే ఆధ్యాత్మిక, అభివృద్ధి, ఆహ్లాదానికి కెరాఫ్‌గా కరీంనగర్ జిల్లా మారిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మన కోసం మన కరీంనగర్ కోసం అన్న నినాదంతో కరీంనగర్ జిల్లా ప్రజలకు ఆరోగ్యం, ఫిట్నెస్‌పై అవగాహన కల్పించడానికి కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ ఆదివారం ఉదయం నిర్వహించిన మారథాన్ కేబుల్ బ్రిడ్జి వద్ద మంత్రి జెండా ఊపి మారథాన్ని ప్రారంభించి జిల్లా కలెక్టర్, కమిషనర్‌లతో కలిసి బ్రిడ్జిపై నడిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాకే తలమానికంగా నిర్మిస్తున్న రివర్ ఫ్రంట్ పనులు ఒకసారి పూర్తయ్యాయి అంటే ఆధ్యాతికంగా, అభివృద్ధి, ఆహ్లాదానికి కేరాఫ్‌గా కరీంనగర్ జిల్లా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రం ఆవిర్భవించిన దశాబ్ది కాలంలోనే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చేపట్టిన రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, చూద్దామనాన్న కనబడని గుంతలు, కళ్ళు జిగేలుమనే విద్యుత్ దీపాలతో పాటు మానేరుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జ నిర్మాణాలతో హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందిన జిల్లాగా కరీంనగర్ రూపాంతరం చెందిందని, మరో సంవత్సరంలో రివర్ ఫ్రంట్ పనులు పూర్తీ చేసుకొని ప్రపంచ స్థాయిలో కలలో కూడా ఊహించని విధంగా, అద్భుత పర్యాటక ప్రాంతంగా కరీంనగర్ జిల్లా నిలువనుందని తెలిపారు. ఒకవైపు ఐటీ టవర్ మరొక వైపు మెడికల్ కళాశాల, వెంకటేశ్వర స్వామి, దేవాలయం, శ్రీకృష్ణుని టెంపుల్ నిర్మాణాలతో భావితరానికి అద్భుతమైన నగరాన్ని అందించే విధంగా కరీంనగర్ జిల్లా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 10 కిలోమీటర్లు, 21 కిలోమీటర్లు కేటగిరిలలో మహిళలకి, పురుషులకి విడివిడిగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వజ్ర హాస్పిటల్స్ డాక్టర్ సుమన్ దంపతులు, ఐవీవై అండ్ సిద్ధార్థ స్కూల్ చైర్మన్‌లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, సిపి సుబ్బారాయుడు, కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలగందల్ ఖిల్లాలో మెగా శ్రమదానం

మొదటి పేజీ తురువాయి..

కరీంనగర్ ప్రభాతవార్త: ఎలగందుల ఖిల్లా రూపురేఖలు తిరిగి సంతరించుకునేలా అధికారులు, ఉద్యోగులు, మహిళ సంఘాల సభ్యులు, పారిశుధ్య కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి చేసిన శ్రమదదానం ఆనిర్వచనీయం, అమోఘమని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొత్త పల్లి మండలంలోని ఎలగందల్ ఖిల్లాలో ఆదివారం నిర్వహించిన మెగా శ్రమదాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పూర్తిగా నిండు పొదలు, గడ్డి, చెత్త, ప్లాస్టిక్‌తో నిండిపోయిన ఎలగందల ఖిల్లా పరిసరాలను ఉద్యోగులు, మహిళా సంఘాలు పారిశుధ్య కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి అత్యంత ఆసక్తిగా శ్రద్ధగా ఇష్టంతో చేసిన శ్రమదానంతో ఎలగందల ఖిల్లా అత్యంత రమణీయంగా కమనీయంగా మారిపోయింది. స్వచ్ఛతా హి సేవలో భాగంగా ఖిల్లాలో ఒక పెద్ద శ్రమదాన కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందని ఇచ్చిన ఒక పిలుపుతో జిల్లాలోని నలుమూలల నుండి తరలివచ్చిన జన సందోహాన్ని, చేస్తున్న పనిని కలెక్టర్ దగ్గరుండి పని చేస్తూ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పూర్తిగా నిండు పొదలు, గడ్డి, చెత్త ప్లాస్టిక్‌తో నిండిపోయిన ఎలగందుల ఖిల్లాను శ్రమదానంతో ఖిల్లా రూపురేఖలు తిరిగి సంతరించుకునేలా చేశారని అన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. మన ప్రాచీన సంపదను, వారసత్వ సందపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, దీనిని నిరంతరం కొనసాగించాలని పేర్కొన్నారు. కొత్తపల్లి, కరీంనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి శ్రీలత, స్థానిక సర్పంచ్ ఎద్దండి షర్మిల, ఎంపీటీసీ గౌడ్, ఉప సర్పంచ్ నరేష్, డిఆర్డిఒ శ్రీలత, డిపిఒ వీర బుచ్చయ్య, డిఈఓ జనార్ధన్‌రావు, సీఈఓ పవన్‌కుమార్, ఎంపీడీఓలు శ్రీనివాస్ రెడ్డి, దివ్య దర్శన్‌రావు, యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ సమన్వకర్త రమేష్, ఎంపీఓ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీనివాస్, 15 మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఆర్టీసీ డిపోలో అగ్నిప్రమాదం

మొదటి పేజీ తురువాయి..



ఆ బస్సును డిజిల్ ట్యాంక్ వద్ద నిలిపి హైండ్‌బ్రేక్ వేశారు. దీంతో డ్రైవర్ సమీపంలో ఒక్క సారిగా షాట్ సర్క్యూట్ జరిగి బస్సులో వేగంగా పెద్ద ఎత్తున మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో అలర్ట్ అయిన లీడింగ్ హెడ్ బాల నర్సయ్య బస్సు హైండ్ బ్రేక్ తీసి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా తన చేతులకు గాయాలయ్యాయి. మరో ఆర్టీసీ బస్సుతో ఆ బస్సును బంక్ ప్రాంతం నుండి ముందుకు కదిలించే ప్రయత్నం చేసినప్పటికీ బస్సు కదలలేకపోయింది. దీంతో డిపో సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చామన్నారు. ఫైరింజన్ వచ్చేలోపు బస్సుతో పాటూ డిజిల్ బంక్ వద్ద ఉన్న మిషన్‌తో పాటూ ఫర్మీచర్ అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో సుమారు 55లక్షల విలువ గల బస్సుతో పాటూ 3లక్షల ఫర్మీచర్ ధ్వంసం అయినట్లు మేనేజర్ వివరించారు.

**నిర్లక్ష్యం వహించిన ఫైర్ సిబ్బంది..?**


ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ బస్సు అగ్ని ప్రమాదానికి గురైందని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందించిన సుమారు 30నిమిషాల నుండి 45నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలానికి ఫైరింజన్ రావడంతో పూర్తి స్థాయి బస్సు అగ్నికి ఆహుతికాగా ఫర్మీచర్ సైతం దగ్ధం అయ్యింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది కేవలం 10నిమిషాల లోపే మంటలను ఆర్పినప్పటికీ, 10కిలోమీటర్ల దూరంలో ఫైర్ స్టేషన్ ఉన్నా 10కిలోమీటర్ల దూరం నుండి రావడానికి నిర్లక్ష్యంగా అరగంటకు పైగా పట్టడంతో ప్రమాద తీవ్రత పెరిగిందని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

### అగ్ని ప్రమాదానికి గురైన బస్సు పరిశీలన ...

పట్టణంలోని ఆర్టీసీ డిపో ప్రమాదవశాత్తు రాజధాని బస్సు అగ్ని ఆహుతి కాగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. అభివృద్ధి చేశా అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఎందుకు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయలేదన్నారు. నియోజకవర్గ కేంద్రంలో బస్ డిపోలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైన రాజధాని బస్సు, పక్కనే ఉన్న డిజిల్ ట్యాంక్‌లను పరిశీలించామని, షాట్ సర్క్యూట్‌తో బస్సు కాలిపోయిందని, బస్సులో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదన్నారు. అసమర్థత ఎమ్మెల్యే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో కోరుట్ల చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరిగితే ఫైర్ ఇంజన్ వచ్చేలోపే నష్టం జరిగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షుడు నీయం, మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, భాజన్న, వెంకట్, రిజ్వాన్, ముజిబిత్, సోహెల్, విజయ్, బారీ, గంగాధర్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**కొమొరెడ్డి విజయ్ ఆజాద్ పరిశీలన ...** కోరుట్ల పట్టణంలో ప్రమాదవశాత్తు బస్సు దగ్ధం కావడంతో ఆ ప్రమాదాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమొరెడ్డి విజయ్ ఆజాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న ఎమ్మెల్యే అగ్ని మాపక కేంద్రం కోరుట్లలో ఎందుకు ఏర్పాటు చేయలేకపోయాడని ప్రశ్నించారు. కోరుట్ల ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరిగితే ఆస్తి నష్టం తప్పా నష్ట నివారణ ఎప్పుడు జరుగలేదన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే ఇప్పటికైనా స్పందించి కోరుట్లలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కార్యదర్శి కటుకం చంద్రశేఖర్, సీనియర్ నాయకులు సురభి అశోక్, ఖలీద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**సురభి నవీన్‌కుమార్ పరిశీలన ...** పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురికాగా సంఘటన స్థలాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరుగుతుందని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించిన సరైన సమయానికి రాకపోవడంతో బస్సు పూర్తిగా దగ్ధమై ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. 10కిలో మీటర్ల దూరంలో ఉన్న ఫైర్ స్టేషన్ కోరుట్ల రావడానికి 50నిమిషాలు పట్టడం వారి నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, సీనియర్ నాయకులు పీసరి నర్సయ్య, ఇందూరి తిరుమలవాసు, ఎర్ర రాజేందర్, సాడిగె మహేష్, పీసరి అనీల్, జ్ఞానేశ్వర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ పాలనలో అభివృద్ధిబాటలో పల్లెలు

వీర్నపల్లి, ప్రభాతవార్తః



కేసీఆర్ పాలనలో పల్లెలు అభివృద్ధి బాటలో దూసుకుపోతున్నాయని జడ్పీ ఛైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం పల్లె ప్రకృతి వనం, గ్రామపంచాయతీ భవనం, రైతు వేధిక, ప్యాక్స్ గోదాంను నాఫ్‌స్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి పారంభించారు. అంబేడ్కర్ భవనానికి భూమిపూజ చేసి వికలాంగులకు మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశారు. తెలంగాణలో సబ్బండ వర్గాల అభ్యున్నతి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభత్వం కృషి చేస్తుందన్నారు. పల్లె దారులు పచ్చదనంతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయన్నారు. మంత్రి కేటీఆర్ చిత్తశుద్ధితో గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కళావతి, ఎంపీపీ భూల, సర్పంచి దినకర్, ఎంపీటీసీ అరుణ్, ఉపసర్పంచి బోయిని రవి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, పీఏసీఎస్ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లేశం, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మాచర్ల హరీష్‌పటేల్, నాయకులు సాగర్, జగ్మాల్, భగవంతం, మొజేష్, విఠల్, రామస్వామి, చంద్రం, రమేష్, శ్రీరాం, రాములు, సంతోస్, సురేష్, రాజు, రఫీ, దేవరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ప్రకటించిన పిఎం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు,ఉమ్మడి వెల్గటూర్ కిసాన్ మోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో,రావు హన్మంతరావు అధ్య క్షతన,ఇందూరు (నిజామాబాద్)లో జాతీయ పసుపు బోర్డు మంజూరు చేసినందుకు,ఎండపల్లి మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు గాజుల మల్లేశం,మండల అధ్యక్షులు తంగల్లపల్లి చక్రపాణి మాట్లాడుతూ,నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్,పసుపు బోర్డు రావడానికి కష్టపడి ప్రధానమంత్రిని మెప్పించి మంజూరు చేయించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,ప్రధానమంత్రి మోడీ 14 కుల వృత్తుల వారికి చేయూతనిస్తూ విశ్వకర్మ పథకం అమలు చేసినందుకుగాను,సమ్మక్క,సారలమ్మ గిరిజన విశ్వ విద్యాలయం మంజూరు ఇచ్చినందుకు వారికీ తెలంగాణ రైతాంగం తరుపున,ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొత్తపేట గ్రామ సర్పంచ్ కొమ్ము రాంబాబు,బిజెవైఎం సీనియర్ నాయకులు తిరుమల ప్రమోద్,బిజెవైయం జిల్లా అధికార ప్రతినిధి అమ్ముల నరేష్,కిషాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి పొన్నం నరేష్‌గౌడ్,కిసాన్‌మోర్చా ఉపాధ్యాక్షులు చెల్పూరి మల్లయ్య,రాజారాంపెల్లి



భూత్ అధ్యక్షులు గోపనవేణి గంగాచలం,గాజుల నరేష్,మంతెన రామయ్య,అశోక్,దుర్గం రంజిత్,కల్వల స్వామి,కొడిపుంజుల అంజి, గంటోయి రాజులు,గాజలు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఉండేడలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి,ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చర్చ

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ఉండేడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సాంఘీక శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ చొప్పదండి బుచ్చిలింగం ఆధ్వర్యంలో గ్రామ కో ఆర్డినేటర్ గంధం రవి అధ్యక్షతన గ్రామంలోని ఎస్సీ కుల సంఘాల పెద్ద మనుషుల,ప్రజలు,మహిళలు అందరినీ కలిసి తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు,అభివృద్ధిపై చర్చించడం జరిగింది.వచ్చే ఎన్నికల్లో మన ఈశ్వర్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని,అభివృద్ధిని కొనసాగించాలని తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉండేడ గ్రామ సర్పంచ్ లావణ్యశ్రీనివాస్,మారేడుపల్లి సర్పంచ్ గంధం లక్ష్మినారాయణ,మండల కో ఆర్డినేటర్లు గౌరి చిరంజీవి,లింగంపెల్లి లక్ష్మణ్,సొల్లు రాజేష్,ముంజ మొగిలి,బండారి సంతోష్,ప్రభంజన్,గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి,ప్రధాన కార్యదర్శి లచ్చయ్య,లింగయ్య,రాజేశ్వరి,రాయమల్లు,లింగయ్య,అంకుల్ పాల్గొన్నారు.

# 317 జీవోను రద్దు చేయాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 317 జీవోని తీసుకువచ్చి కుమ్రం భీం జిల్లా నిరుద్యోగులకు పూర్తి అన్యాయం చేసిందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టీకానంద్,గుడిసెల కార్తిక్‌లు ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డీవైఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ జీవో ద్వారా జిల్లాలో భర్తీ చేయాల్సిన పోస్టులు పూర్తిగా తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 317 జీవోని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్థానికత ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని, జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకి ఉద్యోగాలు ఇవ్వాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్ చేశ్యారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు వడ్లూరి శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శులు ఆత్మఉకడి సతీష్, తాళ్లపల్లి రాజేష్, జిల్లా కమిటి సభ్యులు రైతు సవిత, కుర్మిత లక్ష్మి, జిల్లా నాయకులు దుర్గం రాజ్‌కుమార్, జ్యోతి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజలు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని పలు కాలనీలో అభివృద్ధి పనులకు జడ్పి ఛైర్మన్ కోవలక్ష్మి, జడ్పిటిసిల ఫారం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్‌లు కలిసి స్వీకారం చుట్టారు. ఆదివారం పట్టణంలోని బజార్‌వాడిలో మహిళా సంఘాలు మీటింగ్‌లు నిర్వహించడానికి మంజూరైన మీటింగ్ హాలుకు భూమిపూజ చేశారు. అదే విధంగా టీఆర్‌నగర్‌లో హనుమాన్ ఆలయం కాంపౌండ్ వాల్, సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ అలిబిన్ అహ్మద్, టౌన్ ప్రెసిడెంట్ అహ్డ్, శ్రీనివాస్, రమేష్, రాపర్తి శంకర్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు బావిలో పడి గొర్రెల కాపరి మృతి

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన సిద్దుల గంగయ్య(65) అనే గొర్రెల కాపరి ఆదివారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడని ఎస్ఐ సతీష్ తెలిపారు. ఆదివారం ఉదయం గొర్రెల మేపేందుకు వెళ్లిన గంగయ్య ప్రమాదవశాత్తు బావిలో పడటంతో బావిలో వెదకగా మృతదేహం లభ్యమైందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన రాధ భూమయ్య (57) అనే రైతు తన ఇంట్లో ఊరి వేసుకొని ఆత్యహత్య యత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. మద్యానికి బానిసగా మారిన భూమయ్య తాగిన మైకంలో తన ఇంట్లో ఊరి వేసుకున్నాడన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మల్యాలలో 12 మంది కేసు నమోదు..

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన 12 మంది కుల పెద్ద మనుషులపై కేసు నమోదైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన 12 మంది కుల పెద్ద మనుషులు తన భూసమస్య గురించి పంచాయితీ చేస్తామని తమ మాట వినాలని బెదిరించి రూ.30,000 వసూలు చేసి ఎటువంటి పరిష్కారం చూపక పోగా, మరోక రూ.18,000 కావాలని తనని వేదిస్తున్నారని మల్యాల గ్రామానికి చెందిన సిలివేరు రాములు ఇచ్చిన దరఖాస్తు మేరకు 12 మంది కుల పెద్ద మనుషులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు. మండలంలోని గ్రామాలలో ఎవరైనా పంచాయితీ పేరుతో డబ్బులు వసూలు చేసినట్లయితే అలాంటి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

## శ్రీదుర్గా శరన్నవరాత్రోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



గణేష్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీదుర్గా శరన్నవరాత్రోత్స వాల కరపత్రాలను స్థానిక త్రిశక్తి ఆలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముంబైలో జరిగే ఇలాంటి ఉత్స వాలను గత 49సంవత్స రాల క్రితం పట్టణంలోని ప్రారంభించడం జరిగిందని, త్రిశక్తి ఆలయంలో ప్రతి సంవత్స రం దుర్గా శరన్నవరాత్రి ఉత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుతుందన్నారు. ప్రముఖులు, రాజకీయవేత్తల సహాయ సహకారాలతో దిగ్విజయంగా కార్యక్రమాలు చేపుడుతున్నామన్నారు. ఈ వేడుకల్లో ప్రముఖులు, రాజకీయవేత్తలు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గా మండలి గౌరవాధ్యక్షుడు కట్ట నారాయణ, అధ్యక్ష, కార్యదర్శులు కటుకం గణేష్, గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గండ్ర లింగన్న, కస్తూరీ రాజేశ్వర్, కటుకం గంగారాం, సంకు అశోక్, చింత కృష్ణస్వామి, పోతని రాజేశం, సీనియర్ పాత్రికేయులు ముక్కెర చంద్రశేఖర్, గంగుల రాంగోపాల్‌లతో పాలూ పలువురు పాత్రికేయులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన అధికార బీఆర్ఎస్ పార్టీ వార్డుమెంబర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మామడ మండలం కొరిటికల్ గ్రామానికి చెందిన అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డుమెంబర్ మామడ రాజేంధర్‌తో పాటు గ్రామ రజక సంఘం సభ్యులు బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు.

## రహదారికి మరమ్మత్తులు చేయించిన ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో వర్షాకాలంలో చెరువు నిండి మత్తడి దూకడంతో నాలుగో వార్డులో రహదారి వర్షానికి కొట్టుకుపోవడంతో డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ తన సొంత డబ్బులతో రహదారికి మరమ్మత్తులు చేయించారు. శనివారం లింగంపేట వైపు వెళ్తున్న ఆది శ్రీనివాస్ రహదారిని పరిశీలించి, వెంటనే తన సొంత ఖర్చులతో ఆ యొక్క రోడ్డుకు మరమ్మత్తులను చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకుల చొరవతో రహదారికి మరమ్మత్తులు చేయించారు. కాలనీవాసులు రహదారి లేక ఇబ్బందులు ఎదుర్కోగా రహదారికి మరమ్మత్తులు చేయించిన ఆది శ్రీనివాస్‌కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరినేని అంజన్ రావు, ఆవారి రమేష్, ఎల్లా దశరథం, ఆవారి మనోహర్, ముద్దాల తిరుపతి, కోరుట్ల చంద్రయ్య, మిరపల్ల కొమురయ్య, ఏనుగుల పరుశ రాములు, మీరుపాలక కంటయ్య, ఏనుగుల పరుశురాం, పరుశ రాములు, మల్లారపు దేవరాజు, ఎల్లా నరేష్, తొత్తల నాగరాజు, మేకల ప్రవీణ్, మారుపాక రాజు తదితరులున్నారు.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఉప్పెర నీరజ చిన్నారి కూతురు అనారోగ్యంతో బాధ పడుతుండగా, వైద్య చికిత్స నిమిత్తం చందుర్తి మండలం ఆనంతపల్లి గ్రామానికి చెందిన అయితం హరీష్ అమూల్య దంపతుల కూతురు హిమాన్వి మొదటి పుట్టిన రోజు సందర్భంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఎస్ఐ సిరిసిల్ల అశోక్ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఎస్ఐ సిరిసిల్ల అశోక్ కూడా తనవంతు సహాయంగా 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన దాతలను సర్పంచ్ దుమ్ము అంజయ్య అభినందించారు. ఇంకా ఎవరైనా ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావాలని సర్పంచ్ దుమ్ము అంజయ్య తెలిపారు.

## రామగుండం తొలి మేయర్ కొంకటికి సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్, రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణకు బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మోహిద్ సన్నీ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సత్కారం చేశారు. స్థానిక కొంకటి లక్ష్మినారాయణ కార్యాలయంలో బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు మోహిద్ సన్నీ ఆధ్వర్యంలో నాయకులు గజమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆత్మీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన హరీష్‌కు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన అక్కనపల్లి హరీష్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక కాగా, హరీష్‌ను బిఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షులు పసుల రవీందర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు పట్టుదలతో చదివితే అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. ప్రతి యువత పట్టుదలతో చదివి ముందుకు సాగి బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడుచుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగంపల్లి బాబు, కార్యదర్శి లింగంపల్లి శ్రీయల్, నాయకులు నేరెళ్ల రాజేందర్, గుడిసె రాజయ్య, అక్కెనపల్లి రాజేందర్, లింగంపల్లి లక్ష్మణ్, గుడిసె దేవయ్య, లింగంపల్లి వెంకట రాజం, లింగంపల్లి చరణ్, నేరెళ్ల బాబు తదితరులున్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో విధులటు నిర్వహిస్తున్న ఇద్దరు ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ఆదివారం ఈవో కృష్ణ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ అసిస్టెంట్లు చేకుర్తి అశోక్, వంశీ మోహన్‌లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులను సహచర ఉద్యోగులు అభినందించారు.

## దేశ, ధర్మ రక్షణ కోసమే భజరంగ్ దళ్

**- భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ ముప్కె సంపత్ యాదవ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశ, ధర్మ రక్షణ కోసమే భజరంగ్ దళ్ ఉందని భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ ముప్కె సంపత్ యాదవ్, విశ్వహిందూ పరిషత్ సంఘటన కార్యదర్శి ముడపు యాదిరెడ్డి అన్నారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ శోభ యాత్రను నిర్వహించారు. ఈ శౌర్య యాత్ర శివాజీ నగర్, లక్ష్మీనగర్, కల్యాణ్ నగర్ మీదుగా రాజస్థాన్ భవన్ వరకు జరిగింది. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిర నిర్మాణం కోసం ఏర్పాటైన భజరంగ్ దళ్ ఆ లక్ష్యం నెరవేరినందున ప్రస్తుత పరిస్థితుల్లో చట్ట పరిధిలో ఉంటూ దేశ వ్యతిరేక శక్తులతో పోరాడి ధర్మ విజయం సాధించాలని, ధర్మ రక్షణ కోసమే భజరంగ్ దళ్ పాటు పడాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్, భజరంగ్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు మూడం సురేందర్, నగర కార్యదర్శి మేడగోని రవీందర్, గిరిదార్ లాల్ రాటి, కొండపర్తి లింగన్న, గోషిక శ్రీనివాస్, మునుకుంట్ల శ్రీనివాస్, అడిగొప్పుల రాజు, శివ సట్లపల్లి, అనిరుద్, దేవీ లక్ష్మయ్య, శ్రీనివాస్, అనిల్, రమేష్, సంతోష్, వెంకటేష్ తదితరులున్నారు.




## గృహలక్ష్మి పత్రాల పంపిణి చేసిన ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాదాపూర్ గ్రామస్తులకు (50 మందికి) గృహలక్ష్మి లబ్దిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు గృహలక్ష్మి పత్రాలను అదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు. ప్రజల సంక్షేమం కొరాకు అనేక పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. ఇటివల పట్టణంలో మంత్రి హరీష్‌రావు 100 పడకల ప్రభుత్వ అస్పత్రిని ప్రారంభించన్నారు మండలంలోని ప్రతి గ్రామంలో అరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. 2018 లోపు పీఎఫ్ ఉన్న వారికి బీడీ పెన్షన్ అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీ చెపూరి కృష్ణారెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ వెంకటేశ్వర అలయం వద్ద జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1990,91 సంవత్సర 10వ, తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భూపతి, లక్ష్మపతి, శంకర్ హమీద్, గంగాధర్, సుధకార్, ముస్తాక్ పూర్వవిద్యార్థులు సన్మానించారు. పూర్వవిద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మిత్రులు ఆనందంగా గడిపారు. కగా పేద విద్యార్థులకు అర్థిక సహాయం అందించాలని తీర్మానించుకున్నారు. ఈకార్యక్రమంలో సురేష్, నరేంధర్, మహేష్, ప్రభాకర్, శ్రీనివాస్, సురేంధర్, రాజు. పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన కాచం ప్రభాకర్ అనే వ్యక్తి ఈ నెల 1న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆదివారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు పరామర్శించారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఆయన వెంట నాయకులు చింతపల్లి వేణుగోపాల్ రావు, బుచ్చయ్య, రెడ్డవేణ పర్శ రాములు, జింక శ్రీధర్, బండారి శ్రీనివాస్, నాగుల రాము తదితరులున్నారు.

# ముదిమాణిక్యం గ్రామంలో కుక్కల బెడద తగ్గేదెలా ?

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో దాదాపుగా 300 వరకు కుక్కలు ఉన్నాయని, నిత్యం ఇండ్లలో చొరబడి హంగామా చేస్తున్నాయని, వృద్ధులను, చిన్న పిల్లలను కాపాడుకోవడంలో జాగ్రత్తగా ఉండాల్సి వస్తుందని, ఏ క్షణంలో ఏ ప్రమాదం పొంచి ఉందో అని నరకం చూస్తున్నామని అంటున్నారు. పశువుల లేగదూడలు, మేకలు, గొర్రె పిల్లలను కంటికి రెప్పలా చూసుకోవాల్సి వస్తుందని అంటున్నారు. వీటి బెడద తగ్గించే మార్గం ఎవరు చేపట్టాలో, ఎవరికి చెప్పాలో అర్థం అవటం లేదని అంటున్నారు. ఇప్పుడు ఉన్న ఈ సీజన్‌లో కుక్కలు కరిస్తే చికిత్స కోసం నానా తంటాలు పడవల్సి వస్తుందని, కుక్కల బారి నుండి తమ గ్రామస్థులను రక్షించాలని, అందుకు తగిన ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటుచేయాలని ప్రభాతవార్తతో గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఒక్క ముదిమాణిక్యం కాకుండా మండలంలోని చాలా గ్రామాల్లో ఈ కుక్కల బెడద ఎక్కువగానే ఉన్నదని, ప్రతి నెలలో మండల వ్యాప్తంగా దాదాపుగా 50కేసుల వరకు కోతులు, కుక్కలు కరిచిన కేసులు చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నాయని సిబ్బంది అంటున్నారు. గత వారం రోజుల కిందట కుక్కల దాడిలో చిగురుమామిడి మండల కేంద్రంలో 18 గొర్రె, మేక పిల్లలను కొరికి, చంపి తిన్న విషయం తెలిసిందే.

# జగిత్యాల ప్రజలకు అండగా ఉంటా....ఆశీర్వదించండి

- ఇంటింటా కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం
- ఇంటింటికి తిరిగి గ్యారంటీ పథకాలపై అవగాహన
- గ్యారంటీ పథకాలపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇంటింటా తిరుగుతూ ప్రచారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జగిత్యాల పట్టణంలోని 1వ వార్డు, విజయపురిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని ఇంటింటా ప్రచారం చేశారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వెంట ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ గ్యారంటీ పథకాలపై ప్రచారం చేశారు.కాంగ్రెస్ గ్యారంటీ పథకాల కరపత్రాల పంపిణీ చేస్తూ,ప్రచారం నిర్వహించారు.వివాహం అయిన ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని, సిలిండర్ రూ.500లకే ఇస్తామని,మహిళలకు ఆర్‌టిసి బ స్సుల్లో ఉచిత ప్ర యాణం కల్పిస్తామని అన్నారు.రైతులకు,కౌలు రైతులకు రైతుబంధు కింద ఏడాదికి రూ.15 వేలు,వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని అన్నారు.ఆసరా పెన్షన్ రూ.4 వేలు పెంచుతామని అన్నారు.ఇళ్లులేని వారికి ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షలు,యువ వికాసం కింద ఉన్నత విద్యకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు.గృహజ్యోతి కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కోసం ఆత్మ బలిదానాలతో సాధించుకున్న రాష్ట్రంలో స్థానిక ఉద్యోగాలు మెరుగు అవుతాయని భావిస్తే కనీసం ఖాళీలు కూడా భర్తీ చేయలేరని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఫలాలు ప్రజలందరికీ అందాలని అన్నారు.2014 జూన్ తర్వాత పిఎఫ్ ఉన్న వారికి బిడి కార్మికులకు ఒక్కరికీ కూడా బిడిల పెన్షన్ ఇవ్వడం లేదు.బిఆర్‌ఎస్‌పార్టీకి ప్రచార ఆర్భాటం తప్పా ఆచరణలో చిత్తశుద్ధి లేదన్నారు.కాంగ్రెస్ పాలనలో అర్హత ప్రాతిపదికన ఇళ్లు మంజూరు చేశామని అన్నారు.నాలుగున్నర ఏళ్లుగా ఒక్కరికీ కూడా బిసి యాక్షన్ అమలు చేయని రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటేనని అన్నారు.నాలుగేళ్లుగా ఇళ్లు పంపిణీ చేయకుండా కేవలం గృహలక్ష్మి కాగితాలు ఇచ్చి,చేతులు దులుపుకుంటున్నారని,తెలంగాణ బడ్జెట్ 60 వేల కోట్లు ఇప్పుడు 4 లక్షల కోట్లు పెరిగిందన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా గతంలో రూ.2 వేల పెన్షన్ ఇస్తామంటే అప్పటి మంత్రి కెటిఆర్ ఎద్దేవా చేశారని,అనంతరం కాంగ్రెస్ బాటలో నడిచారని అన్నారు.2 లక్షల బాలిక సంరక్షణ పథకం రద్దు చేసి,ఒక లక్ష ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తల్లిదండ్రులకు కళ్యాణలక్ష్మి పథకం కింద లక్ష ఇవ్వడం తోపాటు వధువుకు పసుపు కుంకుమ కింద తులం బంగారం ఇస్తామని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ ఆలోచన విధానం నిర్మాణాత్మకంగా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు అమలుచేస్తామని భరోసానిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి



### పల్ల అపర్ణ సురేష్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో జిల్లా అధ్యక్షుడు కోలేటి రమేష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కోలేటి రమేష్ అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో నూతన జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన పల్ల అపర్ణ సురేష్‌ల ప్రమాణ స్వీకారోత్సవ సభ జరిగింది. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోలేటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి, ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగల వెంకట నారాయణ, జిల్లా ఎన్నికల అధికారి కొమురవెల్లి రాజేందర్, రాష్ట్ర నాయకులు మొగిలిచర్ల కృష్ణమూర్తి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెద్ది వెంకటేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి పద్మ, కోశాధికారి శ్రావణిలు పాల్గొన్నారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు మాడురి ప్రసాద్, అనగం వెంకట్రాజం, చకిలం మారుతి, అల్లంకి సత్యనారాయణ, పల్ల మురళీధర్, శివనాత్రి ప్రసాద్, పల్లా శ్రీనివాస్, కాసం సత్యనారాయణ, అల్లంకి హరీష్, ఎల్లంకి రాజన్న, మహిళా నాయకులు రామిడి హాసిని, పల్లా నవిత, బాదం వాణి, అల్లెంకి స్వాతిలు ప్రమాణ స్వీకారోత్సవ సన్మాన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ మహిళలు ఇంటికి పరిమితం కాకుండా రాజకీయంలోనూ రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహిళా జిల్లా అధ్యక్షురాలు పల్ల అపర్ణ సురేష్ దంపతులను ఘనంగా సన్మానించారు.

# జగిత్యాల వార్త



## జగిత్యాల డిఎస్పీని కలిసిన విఆర్పీ పార్టీ అభ్యర్థి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



విద్యార్థి రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు జగిత్యాల నియోజకవర్గ అభ్యర్థి బుక్యా నందు నాయక్ పార్టీ కార్యాలయం సారంగాపూర్,బీర్‌పూర్ మండలాల్లో ప్రారంభించిన సందర్భంగా జగిత్యాల డిఎస్పీ వెంకట స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఆయన వెంట ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ డా.తుకారం జాదవ్ ఉన్నారు.

## జగిత్యాల ప్రెస్‌క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే ,జెడ్పి చైర్‌పర్సన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ తహశీల్ చౌరస్తాలో రూ.10 లక్షల నిధులతో నిర్మించిన జగిత్యాల ప్రెస్‌క్లబ్ జర్నలిస్టు అసోసియేషన్ నూతన భవనాన్ని ఆదివారం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చీటి శ్రీనివాస్‌రావు,ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి,సీనియర్ పాత్రికేయులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పోలీస్ ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన ఫిజికల్ కోచ్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు అభ్యర్థులు బిఎస్ఎఫ్,ఆర్మీ,సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించి జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలవగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను సన్మానించి వారిని అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తోట ప్రభు,ఏనుగుల నరేష్,నీలి ప్రతాప్,గాదె కార్తీక్,సాయికుమార్,తిరుపతి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానిమోడీ చిత్రపటానికి పాలభిషేకం చేసిన మోహర్‌రావు పటేల్

లోకేశ్వరం, ప్రభాతవార్త :

మండలంలోని ధర్మోరా గ్రామంలో పర్యటించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఇ చ్చినందుకు ప్రధానిమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బోస్లే మోహన్‌రావు పటేల్. అనంతరం ఆయన మాట్లాడుతూ పసుపో బోర్డు ఏర్పాటు చేయడం వలన కేసీఆర్ ప్రభుత్వం దిక్కుతోచని ఆలోచనలో పడ్డారన్నారు ప్రతీ రైతు ఆనందంగా ఉండడమే ప్రధాని మోడీ లక్ష్యం అని, రాబోయే రోజులలో మరెన్నో పథకాలు పేద రైతుల కోసం ప్రవేశపెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సెక్యూరిటీ సిబ్బందికే సెక్యూరిటీ లేదు

## సెక్యూరిటీ గార్డుపై దాడిని తీవ్రంగా ఖండించిన ఏఐటీయూసీ

రామగిరి–ప్రభాతవార్త



ఆర్జీ3 ఏరియాలోని జిఎం కార్యాలయం ఆవరణలోని సెక్యూరిటీ మేయిన్ గేట్ వద్ద సెకండ్ షిఫ్ట్ లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి సెక్యూరిటీ గార్డు ఇనుగురాళ్ళ నాగయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ఏఐటీయూసీ. వివరాల్లోకి వెళ్తే శనివారం నాడు ఆర్జీ3 ఏరియాలోని జిఎం కార్యాలయం ఆవరణలోని సెక్యూరిటీ మేయిన్ గేట్ వద్ద సెకండ్ షిఫ్ట్ లో సింగరేణి సెక్యూరిటీ గార్డు ఇనుగురాళ్ళ నాగయ్య వృత్తిరిత్యా విధులు నిర్వర్తిన్నాడు. ఇదే సమయంలో జిఎం సమావేశ మందిరంలో జిఎంలు, హెచ్వోడీస్, ఉన్నత అదికారులతో వీడియోకాన్ఫరెన్స్ జరుగుతున్నది. ఇంతలో భూనిర్వాసిత గ్రామమైన లద్నాపూర్ సర్పంచ్ భర్త మరియు అతనితో వచ్చిన వ్యక్తులు జిఎం ను కలువాలని జిఎం కార్యాలయానికి రావడంతో అక్కడే ఉన్నటు వంటి సిబ్బంది జిఎం వీడియోకాన్ఫరెన్స్ లో ఉన్నారు కాబట్టి మీరు మళ్ళీ రండి అని అన్నాడు. దీంతో భూనిర్వాసిత ప్రజలపై ఇంత నిర్లక్ష్మా అంటు సిబ్బందితో గొడవకు దిగారు. ఇది గమనించిన మేయిన్ గేట్‌లో సెక్యూరిటీ గా డ్యూటీ చేస్తున్న ఇనుగురాళ్ళ నాగయ్య వారి వద్దకు వెళ్ళి సర్దిచెప్పె సందర్భంలో నాగయ్యపై సర్పంచ్ భర్త మరియు అతనితో వచ్చిన వ్యక్తులు దాడి చేయడం జరిగింది. ఈ సంఘటనను గమనించిన తోటి సెక్యూరిటీ సిబ్బంది హుటాహుటీన అక్కడకు చేరి గొడవను ఆపి పై అధికారులకు సమాచారం అందించి గాయాలపాలైనా తోటి సెక్యూరిటీ గార్డు నాగయ్య ను స్థానిక డిస్పెన్సరీ కి తీసుకువెళ్ళి అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గోదావరిఖనిలోని ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఈ సందర్భంగా ఈ దాడికి సంబంధించిన సీసీ ఫుటేజీ రికార్డును బయటకు తీసి సెక్యూరిటీ సిబ్బందికి అండగా నిలవాలని దాడి చేసినవారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఏఐటీయూసి నాయకులు డిమాండ్ చేసారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాగయ్యను ఏఐటీయూసి నాయకులు పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి దాడులు కొత్తేం కాదని ఇదివరకు ఒక గార్డు మీద, అండర్ మేనేజర్ మీద కూడా దాడులు జరిగాయని అయినప్పటికి కంపెనీ లెవెల్ లో యాక్షన్ లేకపోవడంతో దొంగలు కూడా భౌతిక దాడులకు దిగుతున్నారని, కంపెనీ ఆస్తులు కాపాడడం కోసం సెక్యూరిటీ సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తుంటే ఒకవైపు దొంగలు, మరోవైపు రాజకీయ నాయకులు స్వార్ధం కోసం చేస్తున్న భౌతిక దాడుల నుండి కాపాడా లని, సెక్యూరిటీ సిబ్బందిని ఆస్తుల పరిరక్షకుడుగా చూడాలని ఇలాంటి దాడులు మరోసారి జరుగకుండా కంపెనీ చట్టభద్ద చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసి పక్షాన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవీ రావు, బ్రాంచ్ సెక్రెటరీ ఎంఆర్సి రెడ్డి, డిటి రావు, జూపాక రాంచందర్, నూనె కొమురయ్య, ఆకుల శంకర య్య, రయణయ్య, మొండయ్య, రాజేం దర్, రమేష్, శంకర్ పాల్గొన్నారు.

# పెద్ద చెరువులో బోటు ప్రయాణంను ప్రారంభించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి – ప్రభాతవార్త :

పట్టణంలోని పెద్ద చెరువులో టిఎస్ టూరిజం ఏర్పాటు చేసిన బోటును ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద చెరువును మినీ ట్యాంక్‌గా ఏర్పాటుకు అన్ని పనులు పూర్తయ్యాయని పట్టణ ప్రజలకు సాయంత్రం వేళలలో వాకింగ్‌తో పాటు అహ్లాదరకమైన వాతావరణంను అందించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తవుతున్నటు ్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినిపల్లి చంద్రశేఖర్‌రావు, , తదితరులు పాల్గొన్నారు.

# పసుపుబోర్డు ఏర్పాటు పట్ల బిజెపి సంబురాలు

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

ప్రధాని మోడీ పసుపు బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం పట్ల పట్టణంలోని పాతబస్టా ండ్ వద్ద జాతీయ రహదారిపై బిజెపి నాయకులు ఆదివారం టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు పసుపు చల్లుకున్నారు. ఈ మేరకు బిజెపి శ్రేణులు మాట్లాడుతూ ఎంపి అర్వింద్ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డు ఏర్పాటు అవుతుందని టిఆర్ఎస్ నాయకులు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపి అర్వింద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు హామీలు గానే మిగులుతాయే తప్ప ఎప్పటికి ఆచరణలోకి సాధ్యం కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు



దొనికెల నవీన్, సాంబారి ప్రభాకర్, సుఖేంద ర్‌గౌడ్, మీనా, లావణ్య, సౌజన్య, శ్రీనివాస్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు గొడుగులు అందజేత

కమాన్‌పూర్ – ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలంలోని ఎస్‌బిఐ బ్యాంకు వద్ద కంకులు విక్రయించే జమాత్‌పూరి మమతకు అదేవిధంగా రాంనగర్‌లోని సోడాలు విక్రయించే ముషం చంద్రయ్యకు పుట్టలింగమ ్మ ట్రస్టు సౌజన్యంతో స్థానిక బిఆర్ఎస్ నాయకుల గొడుగులు అందించారు. ఎండవేడిమి తట్టుకోవటానికి వారికి ఈ గొడుగులుల ఉపయోగపడుతాయని వారు తెలిపారు. కాగా తమకు గొడుగులు అందించటం పట్ల చిరువ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, నాయకులు నీలం శ్రీనివాస్, నీలం రాజయ ్య, బంగారు గట్టయ్య, నక్క శంకర్, అనిల్, అంభీరు రవి, రెడ్డి శేఖర్, సాన సురేష్, సదయ్య, పలిగిరి సందీప్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ

## – డిసిహెచ్ఎస్ డాక్టర్ రమాకాంత్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు (9), సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్) పోస్టు 1లకు కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేసేందుకు ఆసక్తి గల వైద్యులు ఈ నెల 10వ మంగళవారం ఉదయం 11గంటలకు నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ రమాకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్న వాక్ ఇన్ ఇంట ర్వ్యూకు ఆసక్తి గల వైద్యులు వారి యొక్క బయోడేటాతోపాటుగా వారి యొక్క అన్ని ఒరిజినల్, ఒక సెట్ జిరాక్స్ సర్టిఫికేట్‌లతో హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9573141615 నందు సంప్రదించాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ రమాకాంత్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ముదిరాజ్ సభకు తరలివెళ్లిన మంథని నాయకులు

మంథని – ప్రభాతవార్త

ముదిరాజ్ హక్కుల సాధనకోసం రాష్ట్ర రాజధానిలో ఆదివారం చేపట్టిన మహాసభకు మంథని నుండి ముదిరాజ్ నాయకుడు పోతరవేణ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. మంథని పట్టణంలోని బోయినిపేట, గుంజపడుగు, ముత్తారం, కమాన్‌పూర్, జూలపల్లి ప్రాంతాల నుండి క్రాంతికుమార్ ఆధ్వర ్యంలో ప్రత్యేక బస్సుల్లోత ముదిరాజ్‌లు తరలివెళ్లారు.



# మెట్‌పల్లి వార్త



## ఎలక్ట్రికల్ వేల్ఫేర్ ఆసోసియేషన్‌కు ప్రోసిడింగ్ కాపీ అందజేసిన డా.కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :



పట్టణంలోని ఎలక్ట్రికల్ వెల్ఫేర్ ఆసోసియేషన్‌కు మంజూరైన రూ.3లక్షల ప్రోసిడింగ్ కాపీని అసోసియేషన్ సభ్యులకు ఆదివారం టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఆసోసియేషన్‌కు చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు, డా. సంజయ్‌కు, స్థానిక నాయకులు అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ వెల్ఫేర్ ఆసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్‌లకు శంకుస్థాపన

మెట్‌పల్లి – ప్రభాతవార్త :

పట్టణంలోని రూ.కోటి నిధులతో నిర్మించబోయే హెల్త్ సబ్ సెంటర్లకు ఆదివారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శంఖుస్థాపన చేశ్వారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంక్షేమం దృష్టా ్య టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంరక్షణ కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారాని తెలిపారు. త్వరలోనే హెల్త్ సబ్ సెంటర్‌ల నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినిపల్లి చంద్రశేఖర్‌రావు, ,కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఆత్మగౌరవ సభకి తరలిన రుద్రంగి ముదిరాజ్ సంఘం సభ్యులు

రుద్రంగి, ప్రభాత వార్త:



ఆత్మగౌరవ సభకి తరలిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభకి రుద్రంగి మండలం నుండి ముదిరాజ్ సంఘం సభ్యులు ఆదివారం తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల పై చిలుకు ఉన్న ముదిరాజులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాధికారం లక్ష్యంగా ముదిరాజులను బిసి – డి నుండి బిసి – ఏ లోకి మార్పే ధ్యేయంగా ప్రజాస్వామ్యంలో మా హక్కులను, మా వాటాను సాధించుకునేందుకు ముదిరాజ్ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. చట్ట సభల్లో ముదిరాజులు అడుగుపెట్టి ముదిరాజుల హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గడప..గడపకు...ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 08, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప..గడపకు..ఇంటింటా ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్ కట్ట మైసమ్మ ఆలయం నుంచి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ కమిటీ క్యాంపెయిన్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. కిరాణా దుకాణాలు, సెలూన్ షాప్‌లు, టిఫిన్ సెంటర్‌లు, చికెన్ సెంటర్‌లు, బట్టల షాపులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, వంటగ్యాస్ దర 500 రూపాయలకే అందించనున్నట్లు సంగీతం వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్



నాయకులు ఆకునూరి బాల్‌రాజు, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, జిల్లా కార్యదర్శి వెంగళ అశోక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్, డిసిసి మల్లేశం గౌడ్, తాటికొండ శ్రీనివాస్, రెడ్డిమల్ల భాను, చిందం శ్రీనివాస్, అకినే సతీష్, జడల రాజు, పైసా అంజనేయులు, యాదయ్య పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు ప్రకటించినందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... 70 సంవత్సరాల నుంచి తెలంగాణలో ఏ ప్రభుత్వం పసుపు బోర్డు ప్రకటించకుండా మాయమాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారు కానీ ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు భరోసా కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు మంజూరు చేశారని, అంతేకాకుండా తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వాన్ని ది పూర్తి వాటా ఉందని రానున్న రోజుల్లో బిజెపిని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు దిశగా రైతులు కోరుకుంటున్నారని అన్నారు. అలాగే దళిత బంధు పేరుతో లక్ష ,రెండు లక్షల వరకు రూపాయలు వసూలు చేస్తున్నారని, బిసి బంధు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, రానున్న ఎలక్షన్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే ను డిపాజిట్ లేకుండా ఓడించాలని మెజార్టీతో బిజెపిని గెలిపించాలని కోరారు. అలాగే పసుపు బోర్డు ప్రకటించినందుకు నరేంద్ర మోడీ కి రైతుల పక్షాన, ఓదెల మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి, మండల వైస్ ప్రెసిడెంట్ ఎంబాడి



మల్లేశం, బూత్ అధ్యక్షులు మెరుగు సారంగం, రామినేని రాజేంద్ర ప్రసాద్, పైడిపల్లి రమేష్, శాతల్ల కుమార్, వంగరి చందు, గొర్ల సాయి, చింతం సత్తయ్య, బుద్దే స్వామి, మేకల రవి, బోడకుంట హరీష్, తోట రాజయ్య, రామగిరి కృష్ణ, క్యాతం సాయి, రైతులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# చిల్వాకోడూర్ గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బిఆర్ఎస్‌లోకి చేరిక

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ అల్లాడి వేణు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. అల్లాడి వేణు వెంట 20 మంది కార్యకర్తలకు మంత్రి కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, పభాతవార్త :



తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లోని ఎనిమిదవ డివిజన్‌లో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు ,ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ కాంగ్రెస్, బిజేపి పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, బంగారు తెలంగాణ బిఆర్ఎస్ కేసీఆర్ సీఎం గారితోనే అభివృద్ధి చెందిదన్నారు. రానున్న ఎన్నికల్లో మానకొండూర్ ఎమ్మెల్యేగా అత్యదిక మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సల్ల శారద రవిందర్, బిఆర్ఎస్ అలుగునూర్ అద్యక్షులు జాప శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సల్ల మహెందర్, సిల్ల పరశరాములు తదితరులుపాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో సన్మానం

కుంటాల, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని మారుమూల గ్రామమైన దౌనెల్లి నుంచి సివిల్ కానిస్టేబుల్‌కు ఇటీవల ఎన్నికైన కొండూర్ లక్ష్మణ్ దౌనెల్లి, కుంటాల బీజేవైఎం టీమ్ తరపున ఆదివారం రోజున కుంటాల ఇలవేల్పు గజ్జలమ్మ సన్నిధిలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మీరు చేసే సేవలు పదిమంది ఆదర్శవంతంగా ఉండి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుంటాల మండలం బీజవైఎం ప్రసిడెంట్ ముత్తేష్ యాదవ్, ప్రసిడెంట్ శ్రీనివాస్, కార్యదర్శులు సాయినాథ్, సాయి, వినోద్ పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త



## ముదిరాజుల ఆత్మగౌరవ సభకు బయలుదేరిన ముదిరాజులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని నాంసానిపల్లి ముదిరాజుల సంఘం సభ్యులు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే ముదిరాజుల ఆత్మ గౌరవ సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఇరవేణి రాజు, ఉప సర్పంచ్ ఇరవేణి రమేష్ మాట్లాడుతూ.... సికింద్రాబాద్ లో నిర్వహించే ముదిరాజుల ఆత్మగౌరవ సభకు బస్సులలో పెద్ద ఎత్తున హాజరై ముదిరాజుల హక్కులను సాధించుకొనుటకై సంఘం అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు ముదిరాజ్ బిడ్డ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇరవేణి రమేష్, సంఘం అధ్యక్షులు ఇరవేణి రాజు, పైడి సదానందం, శంకరయ్య, మొండయ్య, రాజయ్య తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మ దయ అందరిపై ఉండాలి

### జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



శ్రీలోకమాత పోచమ్మ తల్లి 61వ వార్షికోత్సవ సందర్భంగా మహిళలు పోసిన ఒడిబియ్యాన్ని అన్నప్రసాదంగా ఆదివారం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పాల్గొని అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి దయ అందరిపై ఉండాలని, అమ్మవారు అందరిని చల్లగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి, గిరి నాగభూషణం, పట్టణ ప్రముఖులు, ప్రజలు, పెద్ద ఎత్తున మహిళలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా దుబ్బయ్య

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా జాబితాపూర్ ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు గున్న దుబ్బయ్యను, పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావులు నియామకం చేయండం పట్ల పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, బోయినపెల్లి ఆనందరావులు సంతోషం వ్యక్తం చేశారు.

# పి.వి. జిల్లా ఏర్పాటుకు కదలిరండి.. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ పాత తాలూకా కేంద్రంగా, హుస్నాబాద్ ప్రాంతాన్ని కలుపుకుని, మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహారావు పేరున పి.వి. జిల్లా ఏర్పాటుకు జెఎసి జిల్లా సాధన కమిటీ చేపట్టిన ప్రజాస్వామ్య యుద్ధానికి అన్ని వర్గాల ప్రజలు కదలిరావాలని ఆదివారం సాయంత్రం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి సాధన కమిటీ నాయకుడు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, రవీందర్‌రావులు పిలుపునిచ్చారు. జెఎసి నేతలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ఏర్పాటయిన 33జిల్లాలకు ఉన్న మౌళిక సదుపాయాల కన్న హుజురాబాద్ ప్రాంతంలో జిల్లాకు కావాల్సిన అన్ని రకాల అర్హతలు ఉన్నాయన్నారు. సికిం ద్రాబాద్, బల్లార్షా సెక్షన్ల మధ్య రైల్వే లైన్ బిజిగిరిషరీఫ్, జమ్మికుంట, ఉప్పల్ మూడు రైల్వేస్టేషన్లు ఉన్నాయని, దేశ నలుమూలలను కలుపుతూ హుజురాబాద్ ప్రాంతానికి రైలు సౌకర్యం, రోడ్డు, రవాణా సౌకర్యం, ఎఫ్‌సిఐ గోదాంలు, సివిల్ సప్లై గోదాంలు, వీటన్నింటికి మించి, దక్షిణ భారతదేశంలోనే రెండోవ కాటన్ మోడల్ మార్కెట్ జమ్మికుంటలో ఉండడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. భారతదేశంలో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) మొదటిది బాంబే నగరం కాగా, రెండోవది దక్షిణాదిలో జమ్మికుంటలో కాటన్ మార్కెట్ అన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తున్నదని జెఎసి నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యసంస్థలకు ధీటుగా హుజురాబాద్ ప్రాంతంలో కేజి టు



పిజి, ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటిఐలు ఉన్నాయన్నారు. అన్ని అర్హతలు కలిగి ఉన్న హుజురాబాద్ ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనస్సుతో ఇప్పటికైనా గుర్తించి, ప్రపంచ దేశాలు కొనియాడిన మహోన్నత నేత, స్వర్గీయ పి.వి. నర్సింహారావు పేరున హుజురాబాద్‌ను కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలని జెఎసి నేతలు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జెఎసి నేత వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, కొడిగూటి మొగిలయ్య, శ్యాం సుందర్, సురేందర్, కేదారిశ్వర్, సారభద్రస్వామి, మురళి, చంద్రమోహన్, సురేష్‌కుమార్, రమేష్, నరహరి, రవీందర్, ఓదెలు, శ్రీనివాస్, రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిజెపితోనే మంథని అభివృద్ధి సాధ్యం

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే భారతీయ జనతాపార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తనే సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంథని పట్టణంలో ప్రధాని నరే ంద్రమోదీ చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భగా ఆయన మాటా ్లడుతూ తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ములుగు జిల్లాలో రూ. 900కోట్లతో సమ్మక్క సారలమ్మ పేరుతో గిరిజన విశ్వవిదాయలయం, నిజామాబాద్‌లో పసుపుబోరు ్డ ఏర్పాటు చేయటం తెలంగాణపైన బిజెపి చిత్తశుద్ధిని చూపుతుందన్నారు. 50సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సాధ్యం కాని మహిళాభిల్లును ప్రవేశపెట్టి చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించి మహిళా శక్తిని ప్రపంచానికి చాటిచెపి ్పందన్నారు. అదేవిదంగా వెనుకబడిన తరగతుల వారి జీవితాల్లో వెలుగులు నింపేలా 18చేతి వృత్తులకు విశ్వకర్మయోజన పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత బిజెపికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం పథకం లాగా కార్యకర్తలకకు నాయకులకు కాకుండా లబ్దిదారులకు నిరుపేదలకు అందేవిధంగా ఎంపికకడ పారదర్శకంగా ఉంటుందన్నారు. చేతివృత్తుల జీవితాలనలు మెరుగుపర్చేవిధంగా ప్రధాని మోదీ గొప్ప నిర్ణ్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ



అభివృద్ధికి బిజెపికి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్యప్రకాశ్, బిఎస్‌పి ఇంచార్జీ చిలువేరి సతీష్‌కుమార్, నాయకులు బోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్ పటేల్, మహిళా అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక, ఆరె ఓదెలు, బోయిని నారాయణ, రేపాక శంకర్, మడతనపల్లి ప్రభాకర్, లక్ష్మణ్ తదదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

### - సెస్ డైరెక్టర్ నారాయణరావు - కొత్తపల్లిలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు అన్నారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో రూ. 2లక్షల5వేల వ్యయంతో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్ ఫార్మర్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల దృష్ట్యా లో వోల్టేజీ నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయబావుల వద్ద లో వోల్టేజీ సమస్య నెలకొనివుందని రైతుల విజ్ఞప్తుల మేరకు అదనపు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో వ్యవసాయబావుల వద్ద లో వోల్టేజీ సమస్య తీరనున్నట్లు వివరించారు. మండలంలో లో వోల్టేజీ, తదితర ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకవచ్చిన పక్షంలో తక్షణం నివారణ చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు అక్కపల్లి రాజనర్సింహరెడ్డి, వంగ సురేందర్‌రెడ్డి, డైరెక్టర్లు నర్సయ్య, దేవయ్యలతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తాం



### - కాంగ్రెస్ చేతల ప్రభుత్వం - ఇచ్చిన మాట తప్పదు
### - జగిత్యాల అభివృద్ధికి బాటలు వేసిందే కాంగ్రెస్ - ఖై బజార్ పన్ను రద్దు చేస్తాం
### - కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
### - ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందజేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ చేపట్టే ఎన్నికల ప్రచారం,వ్యూహాలపై చర్చించారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన పదేళ్ల కాలంలో ఎం చేశామో బిఆర్ఎస్ ఎం చేసిందో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించి చెప్పాలని అన్నారు.జగిత్యాల పట్టణాన్ని నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేసినామని,జగిత్యాల అభివృద్ధికి బాటలు వేసిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం బలహీన వర్గాలకు నాలుగున్నర ఏళ్లగా ఒక్కరికీ కూడా స్వయం ఉపాధి పథకం ఇవ్వలేదని,ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా,ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిసిబంధు అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.90 శాతం బలహీన వర్గాలను విస్మరించి కేవలం పది శాతం కులాలకు 400 మందికి మాత్రమే బిసి బంధు ఇచ్చారని,గృహలక్ష్మి పథకం కింద లబ్దిదారులకు బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మంజూరు పత్రం మాత్రమే ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే గృహలక్ష్మి లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వమే పథకం అమలుచేస్తుందని అన్నారు.ఇంటి నిర్మాణం కోసం కాంగ్రెస్‌పాలనలో ఇంటి సామాగ్రి ఇచ్చామని గుర్తు చేశారు.దళితబంధు కోసం 2022-23లో ప్రతి నియోజకవర్గంలో 1500 మందికి దళితబంధు కేటాయించేందుకు రూ.17,700 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి ఒక్కరికీ కూడా దళితబంధు మంజూరు పత్రం ఇవ్వలేదన్నారు.లబ్దిదారులకు నిజమైన లబ్ది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే చేకూరుతుందని,కాంగ్రెస్ పాలనలో అర్హత ప్రాతిపదికన ఇళ్లులేని నిరుపేదలకు రాజకీయాలకు అతీతంగా ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇస్తామని అన్నారు.దేశంలోనే మొదట ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు.ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం అందించే అవకాశమున్నా నిధులు విడుదల చేయక ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తే,పుస్తెలు తాకట్టు పెట్టి జేబుల కెళ్లి డబ్బులుఖర్చు చేస్తే సిఎం సహాయ నిధి ఇస్తున్నామని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు.భవిష్యత్ తరాల కోసం దృష్టిలో ఉంచుకొని భూమి ఇచ్చి, 4 వేల ఇళ్లు కాంగ్రెస్ పార్టీ మంజూరు చేసిందన్నారు.కాంగ్రెస్ నిరుపేదలకు ఇళ్ల కోసం ఇచ్చిన గుంటకు నేడు రూ.5 లక్షల విలువ ఉందని అన్నారు. యావర్‌రోడ్డును 40 ఫీట్ల నుండి 60 ఫీట్ల చేయడం నిజమా కాదా అని అన్నారు.100 ఫీట్ల కోసం ప్రతిపాదన పంపితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని నాన్చి గత ఎన్నికల్లో యావర్‌రోడ్డు అంశం ఎన్నికల్లో పెట్టి లబ్ధిపొందారన్నారు.మైనార్టీలకు 4 శాతం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ అన్నారు.ప్రజలకు కాంగ్రెస్ పాలనలో చేపట్టిన పథకాలు, సేవలను వివరిస్తూ,బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్, మైనార్టీ, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెడుతున్న కేసీఆర్ ప్రభుత్వం

### - కాంగ్రెస్ పార్టీ అధికారంతో ప్రజల కష్టాలు తీరుతాయి
### - మాజీ ఎమ్మెల్యే విజ్జన్న

**ఓదెల, ప్రభాత వార్త:** కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ప్రజల కష్టాలు



తీరుతాయని టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పేర్కొన్నారు. ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు పాదయాత్ర చేసి కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజ్జన్న మాట్లాడుతూ.... రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ. 2500 నగదు, రూ. 500 లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యర్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం,



చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలకు అమలు కానీ దొంగ హామీలతో సిఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదని వారు మండిపడ్డారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే, పార్టీ నాయకులు నియోజకవర్గ సహజ వనరులను దోచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మూల ప్రేం సాగర్ రెడ్డి, బైరి రవి గౌడ్, పరుష రమేష్, బొంగోని రాజయ్య, పాత్రల మైసయ్య, కల్లెపల్లి సతీష్, కోమాల సూడాన్, కొల్లూరి చందు, బైరి సంతోష్, చొప్పరి రాజయ్య, పుప్పాల శంకర్, తోట అనిల్, సమ్మిరెడ్డి, దొడ్డే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జయపాల్‌రెడ్డి కరీంనగర్‌లో విస్తృత ప్రచారం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి కరీంనగర్‌లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ గ్రౌండ్‌లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఉదయం ప్రచారం చేశారు. వాకింగ్‌కు వచ్చిన ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను వారికి వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోఉలు, వ్యాపారులు, వివిధ సంస్థల నిర్వాహకులను కలిసి మద్దతు కోరారు. కాంగ్రెస్ హయాంలోనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం కొందరూ కాంట్రాక్టర్లకు మాత్రమే లబ్ది చేకూరిందని ఆరోపించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో శిలాఫలకాలు తప్ప, చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## దుర్శేడ్ గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్, ఉపసర్పంచ్



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని దుర్శేడ్ సర్పంచ్ గాజుల వెంకటమ్మ, ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావులు ప్రారంభించి దుర్శేడ్ గ్రామ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు మాట్లాడుతూ.. ముందస్తుగా మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 నుండి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజ్యలక్ష్మి, దుర్శేడ్ సింగిల్ విండో డైరెక్టర్ గాజుల అంజయ్య, డీలర్ కిరణ్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# రామగుండం మేయర్ ఇలాకాలో కాంగ్రెస్ పార్టీ నేత విడిది

**- పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న ప్రజలు**

**- విజయవంతమైన మూడవ రోజు ప్రజా దీవెన యాత్ర**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగర మేయర్ డివిజన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ శనివారం రాత్రి విడిది చేశారు. 30వ డివిజన్‌లోని హనుమాన్ నగర్‌లో మక్కాన్‌సింగ్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా డివిజన్‌ప్రజలు మక్కాన్‌సింగ్ దంపతులు మనాలీ రాజ్‌ఠాకూర్‌తో మహిళలు కలిసి మాట్లాడారు. తమ బస్తీలో ఉన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులకు వివరించారు. డిసిసి అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా దీవెన యాత్రలో భాగంగా బొమ్మక రాజేష్ ఇంటి వద్ద నుంచి మొదలైన పాదయాత్ర దారంగుల రమేష్ రాంనగర్ నుంచి 10వ డివిజన్‌లోకి ప్రవేశించనున్న పాదయాత్ర కొనసాగిస్తూ శ్రీ కోదండ రామాలయం ముందు సింగరేణి ఏరియా సుప్రతి 2వ గేట్ ముందు వీధిలోకి చేరుకొని ప్రజలందరితో మమేకమవుతూ బిఆర్ఎస్ పాలన పట్ల వారు చేస్తున్న అన్యాయాలను, దురాగతాలను, మోసాలను, నయవంచనను జనాలను పెడుతున్న ఇబ్బందులను ఎండ కట్టుకుంటూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని, త్వరలో జరుగబోయే ఎన్నికలలో ఒక అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తామని, ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సాగుతున్న ఈ పాదయాత్రకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని చేతి గుర్తుపై ఓటు వేసి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని ముందుకు ఈ ప్రజా దీవెన యాత్ర సాగింది. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ సోనియమ్మ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీలు 500 రూపాయలకే గ్యాసిలిండర్‌ను అందజేస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట అందిస్తామని, పెళ్లయిన ప్రతి గృహిణికి నెలకు 2500 చొప్పున పెన్షన్ అందజేస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని ఆయన చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత రెండు లక్షల రైతు రుణ మాఫీ ఒకే దఫాలో చేపడుతామని, విద్యార్థులకు ఉన్నత చదువులకు 5లక్షల రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తామని, 10లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ భీమా వర్తింపజేస్తామని, వృద్ధాప్య పెన్షన్లు నాలుగు వేల రూపాయల వరకు అందజేస్తామని, దళిత బంధు 15లక్షల రూపాయల వరకు అందజేస్తామని, రైతు కూలీలకు పంటకు 12వేల రూపాయల నగదు అందజేస్తామని, కౌలు రైతులకు సాగు రైతులకు ఎకరానికి 15వేల రూపాయలు అందజేస్తామని, వరి పంటకు బోనస్‌గా 500 రూపాయలు అందజేస్తామని అన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతి గడపకు ఆరు గ్యారెంటీలను చేరవేస్తూ ప్రజల్లో చైతన్యం కలుగజేస్తూ బిఆర్ఎస్ పాలన పట్ల వారు చేస్తున్న మోసాలు ఎండగుడుతూ త్వరలో జరుగబోయే ఎన్నికల్లో నిరంతరం ప్రజాక్షేత్రంలో సమస్యల మీద తిరుగాడుతున్న తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, ఎస్సీ సెల్, బిసి సెల్, వివిధ డివిజన్ అధ్యక్షులు, మహిళా,మైనారిటీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులున్నారు.

## ప్రభుత్వ రైతు రుణమాఫీని త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రుణమాఫీ అమలు ప్రకియను ప్రభుత్వం వేగవంతం చేయాలని పైడిపల్లి రాజు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రుణమాఫీ అమలులో జరుగుతునన జాప్యం రైతులను తీవ్రమైన ఆందోళన గురిచేస్తుందని, రుణమాఫీ కాని రైతులు తీవ్ర ఆవేదన గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గడువు సెప్టెంబర్ నెలతో ముగిసిందని కానీ, నేటికీ కొందరికి రుణమాఫీ కాకపోవడం పట్ల రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసే దుస్థితి వచ్చిందని ఆయన ఆరోపించారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ చేయడానికి ఇబ్బంది ఎదురవుతుందని, బ్యాంకు అధికారులు చెబుతున్నారని, కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంకేతిక కారణాలు తొలగించి వెంటనే రైతులందరికీ రుణమాఫీని త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో రుణమాఫీ కాకపోవడంతో రైతుల తెల్లవారితే బ్యాంకుల చుట్టూ, సొసైటీల చుట్టూ తిరుగుతూ ఎప్పుడు రుణమాఫీ అవుతుందో అర్థం కాక ఆందోళన గురవుతున్నారని బ్యాంక్ అధికారులు, వ్యవసాయ అధికారుల దగ్గర సరైన సమాధానం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వాలు రుణమాఫీని ఒకేసారి చేశాయని, కానీ నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం దశల చేయడం పట్ల ఆయన ఆక్రోషం వ్యక్తంచ చేశారు. ప్రభుత్వ రుణమాఫీ డబ్బులను బ్యాంకులలో జమ చేయాలని, లేని పక్షంలో రైతులతో ఆందోళన చేస్తామని పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## ముస్లిం మైనారిటీల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి


**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం 20వ డివిజన్‌లో ముస్లిం కబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఎవరూ ముస్లిం కబరస్తాన్ నిర్మాణానికి చొరవ చూపలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారానే సకల వర్గాల సక్షేమం సాధ్యమని అన్నారు. 20లక్షల రూపాయల నిధులతో కబరస్తాన్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల కుమార్, కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, నాయకులు హఫీజ్, అల్లి గణేష్ తదితరులున్నారు.



## కెసిఆర్ ప్రభుత్వంతోనే ముంపు గ్రామాల సమస్యకు పరిష్కారం

**వేములవాడ, ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వంతోనే మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అవుతాయని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు అన్నారు. మిడ్ మానేరు ముంపు గ్రామాలైన సంకేపల్లికి చెందిన 45 మంది నిర్వాసితులకు ఇండ్ల పట్టాలు మంజూరు అవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఆదివారం రోజున చల్మెడను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టాల మంజూరుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌నాయకత్వంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, స్థానిక శాసన సభ్యులు రమేష్‌బాబుల కృషితో ముందువు గ్రామాల నిర్వాసితుల సమస్యలు ఇప్పటికే ఎన్నో పరిష్కారం అయ్యాయని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్‌పార్టీకి మరోసారి అధికారం ఇచ్చి, సిఎం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయడంతోపాటు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ఏడాది లోపు ముంపు గ్రామాల సమస్యలన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మ్యాకల రవి, ఎంపిపి బూర వజ్రమ్మ బాబు, వైస్ ఎంపిపి ఆరెని రావు, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావుతోపాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.



## నేడే కిసాన్ గ్రామీణ మేళా

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపం ఆవరణలో సోమవారం నుండి మూడు రోజులు 9,10,11 అక్టోబర్ 2023 తేదీలలో రెండవ కిసాన్ గ్రామీణ మేళా బీజేపీ సీనియర్ నాయకులు కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పోల్సాని సుగుణాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం నవంబర్ 3, 4, 5 తేదీలలో మొదటి కిసాన్ గ్రామీణ మేళాను నిర్వహించి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. గతంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, నూతన వంగడాలు, పద్ధతులు పనిముట్లు, యంత్రాలు ఇలాంటివి రైతు మేళాలో ప్రదర్శించే వారు. కానీ ప్రభుత్వం విస్మరించిన పి.సుగుణాకర్‌రావు రైతు శ్రేయస్సును కోరి తన నిర్వహణలో ఉన్న కిసాన్ గ్రామీణ మేళా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో చేస్తున్నారని, ప్రదర్శనతో పాటు రైతు గ్రామీణ ఆర్థిక ప్రజల అభివృద్ధికై పలు విషయాలపై చర్చ గోష్టిలు, ఉపన్యాసాలు ఆయా రంగాలకు చెందిన నిష్ణాతులతో ప్రసంగించనున్నారని, కరీంనగర్‌లోని పద్మ నాయక కళ్యాణ మండపం ఆవరణలో నిర్వహించనున్న ఈ కిసాన్ గ్రామీణ మేళా ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ వరంగల్ మెదక్ జిల్లాల నుండి రైతులు పాల్గొన్నారని ఈ సందర్భంగా మేళ నిర్వాహకులు తెలిపారు.

# ఛలో హైదరాబాద్ మహాసభకు భారీగా బయలుదేరిన ముదిరాజ్ కులస్తులు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడురు గ్రామ ముదిరాజ్ కులస్థులు వారి డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టడానికి ఛలో హైదరాబాద్ ముదిరాజ్ మహాసభకు భారీగా ముదిరాజ్ కులస్థులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘం కార్యదర్శి శరత్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థులను బిసి-డి నుండి బిసి-ఎ లోకి కుల వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్థుల విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వెనుకంజలో ఉన్నామన్నారు. రాష్ట్రంలో 60 లక్షల ముదిరాజ్ కులస్థులు ఉన్న తమకి పార్టీలలో రిజర్వేషన్ కల్పించి ఎమ్మెల్యే టికెట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్థులను ప్రభుత్వం అణగదొక్కుతుందని తెలుపుతూ తమకున్యాయం చేయాలని, తమ డిమాండ్లను హైదరాబాద్ లో జరిగే మహాసభలో ప్రభుత్వం ముందు పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దమనుషులు, ముదిరాజ్ కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

# టూ వీలర్ బైక్ మెకానిక్ యూనియన్ ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో టూ వీలర్ బైక్ మెకానిక్ యూనియన్ ఎన్నుకోవడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ గా నామకరణం చేసి యూనియన్ కి అధ్యక్షులుగా పోలోజు భాస్కరాచారి, ఉపాధ్యక్షులుగా కొలిపాక శంకర్, ప్రధాన కార్యదర్శిగా చిలుక రాజేందర్, కార్యదర్శి చీరాల అశోక్, క్యాషియర్ కొండి రాజు, డైరెక్టర్లు దాసరి కోటి, ఎగ్గోజు శ్రీనివాస చారి, తంగెళ్ళపల్లి సురేష్, గువ్వాడి సదానందం, కొలువురి రాము, చీరల సాయికృష్ణ, ధర్మారపు నాగరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గణపతి మోటార్స్ హోండా షోరూం ప్రొప్రైటర్ కట్కూరి అశోక్ రెడ్డి, బూర వెంకన్న, బూర శివ కృష్ణ, రవితేజ, రమేష్, నాగరాజు, చిలివేరి అరవింద్, శనిగరపు మాధవ్, తిరుపతి, షరీఫుద్దీన్, శ్రీకాంత్, రాజు, పవన్ చారి, రాజు, నితిన్, రవి, పవన్, ప్రశాంత్, సాయి, నాగరాజు, సాయి, చరణ్, రాకేష్, సాగర్, క్రాంతి, రాజేష్, సంపత్, అంజద్, శ్రీకాంత్, రాకేష్, మల్లేశం, రవి, షఫీ, రాకేష్, ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హోంమంత్రిని భర్తరఫ్ చేయాలి

వీణవంక, ప్రభాత వార్త:

వ్యక్తిగత సెక్యూరిటీ బాపు నాయక్ పై చేయి చేసుకున్న రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీని భర్తరఫ్ చేయాలని వీణవంక మండల కాంగ్రెస్ నేత మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ ప్రభుత్వాన్ని ఆదివారం కోరాడు. మంత్రి శ్రీనివాస్ యాదవ్ శనివారం పుట్టిన రోజు సందర్భంగా కేవలం బొకే తీసుకరాలేదని వ్యక్తిగత సెక్యూరిటీ పై చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి మంత్రి బిఆర్ఎస్ మంత్రి వర్గంలో ఉండటం సిగ్గు చేటని ధ్వజమెత్తారు. వెంటనే ప్రభుత్వం హోంమంత్రి పై కేసు నమోదు చేయనట్లయితే పోలీసులకు ప్రభుత్వం నమ్మకం పోతుందని అంతేకాకుండా మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.

# నరేంద్ర మోడీ చిత్ర పటానికిపాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెవైఎం స్టేట్ మీడియా కన్వీనర్ కామ విజయ్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు, ములుగులో సమ్మక్క సారలమ్మ కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ ప్రకటించిన శుభ సందర్భంగా ప్రధాని చౌరస్తాలో నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మావాది రామన్న, సిలువ లక్ష్మీనర్సయ్య, పెద్దపల్లి రవీందర్, గోగుల రవీందర్ రెడ్డి, జక్కుల నరహరి, ధర్మపురి, అట్కూరి రాజేష్, ఆకుల మల్లేష్, నవీన్, సుధాకర్, మధు, విశ్వేష్, రంజిత్, శ్రీనివాస్, జూల విజయ్, కృష్ణ, వంకర్, రంజిత్ అధిక సంఖ్యలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రాచపల్లిలో బతుకమ్మ చీరల పంపిణీ

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



బతుకమ్మ పండుగ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలందరికి తెలంగాణ ప్రభుత్వం కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను ఆదివారం రాచపల్లి గ్రామ సర్పంచ్ బూస ఆదిలక్ష్మీ మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసిఆర్ తెలంగాణ ఆడబిడ్డలందరికి ఒక పెద్దన్నలాగ 2017 నుంచి ఉచితంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారని, అలాగే మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని మనందరం కేసిఆర్‌కి ఋణపడి ఉన్నామని ఓటుతో ఋణం తీర్చుకోవాల్సిన సమయం వచ్చిందని కావున రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మూడవసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్‌ని కూర్చోబెట్టాలని అన్నారు. అనంతరం మహిళలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూస ఆదిలక్ష్మి, వార్డు సభ్యులు చిదురాల నగేష్ గుప్తా, రంగారెడ్డి, కోఆప్షన్ ఎండి లాల్ మహమ్మద్, బీఆర్ఎస్ నాయకులు బూస అశోక్ యాదవ్, చిరునాగుల బీరయ్య, మద్దూరి శ్రీనివాస్ యాదవ్, డీలర్ వెంకట్రాజం, మహిళలు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాటు పడాలని కాంగ్రెస్ నాయకులు కట్టంగూర్ బుచ్చిరెడ్డి, గూడెపు సారంగపాణి పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్‌లో ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరికి టికెట్ ఇచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమిష్టిగా ఉండి గెలుపు కోసం పోరాడాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్యాట రమేష్, కటంగూరి బుచ్చిరెడ్డి, సాయిని రవి, సారంగపాణి, పుల్లూరి సదానందం, పింగిళి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం యూత్ అధ్యక్షునిగా సంతోష్

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఆబాది కురుమ సంఘం యూత్ అధ్యక్షులుగా గోవింద సంతోష్, ప్రధాన కార్యదర్శిగా ఏగిత అఖిల్, ఉపాధ్యక్షులుగా కొమ్ము రాజు, సహాయ కార్యదర్శిగా కోరే రంజిత్, కోశాధికారిగా కొమ్ము విజయ్, ముఖ్య సలహాదారుడిగా కొమ్ము అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోరే శ్రీనివాస్ కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది 13వ వార్డు కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, జమ్మికుంట గొర్ల సహకార సంఘం అధ్యక్షులు ఏగిత రవీందర్, జమ్మికుంట సహకార సంఘం డైరెక్టర్ దయ్యాల సదానందం, కుల పెద్ద మనిషి కొమ్ము రాజయ్య, హుజురాబాద్ నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎగిత నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు అండగా జేడిఎస్, ఎమ్మార్పీఎస్

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె 14వ రోజులో భాగంగా ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని జేడీఎస్ పార్టీ, ఎమ్మార్పీఎస్‌లు సంయుక్తంగా తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా జనతాదళ్ (సెక్యులర్ పార్టీ) జేడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్దూరి, కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇంజం వెంకటస్వామిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల శ్రమను గుర్తించి నెలకు 18 వేల వేతనంతో పాటు వారి ఇతర డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలంలో వారు చేసిన సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన విషయాన్ని ప్రభుత్వం మరచిపోవద్దని, గ్రామాల్లో ఆశాలు చేస్తున్న సేవలను ప్రభుత్వం గౌరవించాలని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి ఇప్పటికైనా వారికి స్పష్టమైన హామీని ఇవ్వాలని అన్నారు. వారు గత 14 రోజులుగా చేస్తున్న దీక్షలు ప్రభుత్వానికి కనబడటం లేదా అని ప్రశ్నించారు? వారి హామీలను నెరవేర్చకపోతే రానున్న రోజులలో ఆశా వర్కర్ల పక్షాన నిలబడి జేడిఎస్, ఎమ్మార్పీఎస్‌లు సంయుక్తంగా పోరాటాలు చేస్తామని అన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను ప్రారంభించిన రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :




భైంసా పట్టణంలోని ముధోల్ నియోజకవర్గం ప్రైవేటు ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనసూయ పవార్ ట్రస్ట్ చైర్మెన్ పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ ఈ సమాజంలో సామాన్య విద్యార్థులను దేశంలో అత్యున్నతమైన ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే మహోత్తర బాధ్యత గురువులపై ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు సమాజంలోని మంచి చెడుల గురించి వివరించి వారిని సన్మార్గంలో నడిపిస్తూ సమ సమాజ నిర్మాణానికి అవసరమైన అన్ని రకాలుగా స్పూర్తి పొందేలా విద్యార్థులను తీర్చి దిద్దాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని అందజేశారు. ప్రధాన వక్తలుగా డా. ప్రసాద్‌రావు, సుంద్రా సుధీర్, వారి కుమారుడు ప్రముఖ వైద్యుడు డాక్టర్ సతీష్‌రెడ్డి పవార్, దత్త పటేల్, ప్రోగ్రాం కన్వీనర్ రఘునాథ్ చారి, కో కన్వీనర్ ప్రకాష్ పటేల్, నియోజకవర్గ ప్రైవేటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఊపందుకున్న బిఆర్ఎస్-కాంగ్రెస్ ప్రచారాలు

**- అలుకుపలుకు లేని బిజెపి**

చందుర్తి, ప్రభాతవార్త.





అసెంబ్లీ ఎన్నికలకు రోజులు దగ్గర పడటంతో అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అన్ని గ్రామాలను చుట్టుముట్టి ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. బిజెపి పార్టీ ప్రచారంలో వెనుకబడి పోయింది. జడ్పి మాజీ చైర్ పర్సన్ తులా ఉమా మాత్రం గ్రామాల్లో పర్యటిస్తూ పరామర్శలు, శుభకార్యంలో పాల్గొంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి అభ్యర్థిగా చల్మెడ లక్ష్మీనర్సింహా రావు ప్రకటించడంతో కార్యకర్తలతో ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. అధికార పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు పార్టీ అధిష్టానం పౌరసత్వం వివాదంతో టికెట్ ఇవ్వలేదు. ఇద్దరి మధ్య ఇటీవలే ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ రాజీ కుదుర్చారు. దీంతో లక్ష్మీనర్సింహా రావు రమేష్ బాబు వర్గీయులను కలుపుకొని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించారు. నియోజక వర్గంలో ప్రతి గ్రామాన్ని చుట్టు ముట్టి గ్రామ స్థాయి కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన ఆరు గ్యారెంటీ పథకాలనను ప్రజలకు వివరిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఏకకాలంలో రైతు రుణ మాఫీ, ఇందిరమ్మ గృహాలు, అభయ హస్తం, ఉచిత విద్యుత్ తదితర పథకాలతోపాటు అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని చేపడుతున్నారు. ఉదయం పూట బ్రేక్ ఫాస్ట్‌తో కొంత మంది నాయకులను స్వయం కలుస్తూ తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పేరుతో గ్యారెంటీ స్కీంలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వేములవాడ నియోజక వర్గంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ పోటాపోటీగా చేరికల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు దాదాపుగా ఖరారు కాగా, ప్రచారాన్ని ఉధృతం చేసి, పోటా పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, బిజెపి పార్టీ నేటికీ అభ్యర్థి ఎంపికపై స్పష్టత ఇవ్వకపోవడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. బిజెపి నుంచి మాజీ జడ్పి చైర్ పర్సన్ తులా ఉమా, మాజీ మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యా సాగర్ రావు తనయుడు వికాస్ రావు పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ గ్రామాల్లో పర్యటించకపోవడంతోపాటు పార్టీ కార్యక్రమాలపై దృష్టి సారించకపోవడంతో కార్యకర్తలు నిరాశకు గురవుతున్నారు. దీంతో పార్టీకి గడ్డు పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. మండల స్థాయిలో ఉండే కొద్ది మంది నాయకులు తూతూ మంత్రంగా పార్టీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఏది ఏమైనా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నువ్వా... నేనా అన్నట్లు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ప్రచారాన్ని మరింత ఉధృతం చేయనున్నారు.

# గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ

**- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.



గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని డిసిసి అధ్యక్షులు, వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో ఆదివారం 60 మంది యువకులు, రైతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలతో కూడిన మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, అదేవిధంగా 6 గ్యారెంటీలను కూడా కేరళ రాష్ట్రం తరహాలో కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఉచిత బస్సు ప్రయాణం, రైతులను రాజులను చేయడం కోసం 2700లకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏకకాలంలో లక్ష మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని, అదే తరహాలో ఇప్పుడు అధికారంలోకి రాగానే రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసి తీరుతుందని అన్నారు. పై చదువులు చదువుకోవడానికి అవకాశం లేని పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఐదు లక్షల వరకు యువ వికాసం పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. అదేవిధంగా పేద ఇంటి ఆడపడుచులను అభివృద్ధి పథంలోకి తీసుకు పోవడానికి ఆరు గ్యారెంటీలను ప్రవేశ పెట్టి తెలంగాణ ప్రజల యొక్క అభివృద్ధి ధ్యేయంగా ఆరు పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. వాటన్నింటిని గడపగడపకు చేరవేయాలని, ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని అన్నారు. మన వేములవాడ నియోజక వర్గం అన్ని విధాలుగా వెనుకబాటు కారణం ఎవరో ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రి రాజశేకర్ రెడ్డిని తీసుకు వచ్చి ఎల్లంపల్లి శ్రీపాద కాలువ పనుల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు కాలువలు తవ్వి పూర్తి స్థాయిలో రైతులకు నీళ్ల ఇచ్చే విషయంలో ప్రభుత్వ పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. విద్యా రంగంలో కూడా వెనుకబడి పోయామని అన్నారు. బాలికల డిగ్రీ కళాశాల మన వేలమువాడ నియోజక వర్గంలో లేకపోవడం బాధాకరమని అన్నారు. ఎవరు పోతే ఎవరు వస్తున్నారు ఒకసారి గమనించాలని కోరారు. ధన బలం ఒక వైపు ఉంది.. మీ కుటుంబ సభ్యుడిగా నేను ఒక వైపు ఉన్నాను నన్ను దరించి, ఈ ఎన్నికల్లో న్యాయ నిర్ణేతలుగా ప్రజలే ముందుండి నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంత ప్రజలతో అనునిత్యం ఎవరు మమేకమై ఉంటున్నారో ఆపద సంపద కష్టసుఖాలలో ఎవరు పాల్గొంటున్నారు ఆలోచించి ఒక్కసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జడ్పిటిసి నాగం కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్, నాయకులు దొంగరి భూమయ్య, మల్లారపు రాజయ్య, సంటి ప్రసాద్, బొజ్జ మల్లేశం, పొంచెట్టి వెంకటేష్, శ్రీనివాస్, తిరుపతి, జలంధర్, మధు, గుంటుక అన్, నరేష్, నర్సయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి... కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

**- వేములవాడ పట్టణం భగవంత రావు నగర్‌లో ఆది శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం**

వేములవాడ, ప్రభాతవార్త.



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని భగవంతు రావు నగర్‌లో ఆదివారం గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెన్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 అంశాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్, సంగ స్వామి, సాగరం వెంకటస్వామి, రాకేష్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు తప్పిన ప్రతీ టీకా వేయించాలి

**- డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు తప్పిన ప్రతీ టీకా వేయించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమం మూడవ రౌండ్ అక్టోబర్ 9వ తేదీ నుంచి అక్టోబర్ 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పుట్టినప్పటి నుంచి ఐదు సంవత్సరాల వరకు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తీసుకోకుండా ఉన్న వారికి అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, వ్యాధి నిరోధక టీకాలు తీసుకోనట్లయితే వారందరికీ ఇంటెన్సైడ్ మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం ద్వారా టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, గ్రామాలలోని ఇమ్యునైజేషన్ సెషన్ సెంటర్లలో ఈ టీకాలు ఇవ్వడం జరుగుతుందని, మొత్తం ఇమ్యునైజేషన్ సెషన్‌ల సంఖ్య 187 అని, పుట్టినప్పటి నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు టీకాలు తీసుకొని, వారిని సర్వే ద్వారా గుర్తించిన పిల్లల సంఖ్య 483 అని, అదేవిధంగా టీకాలు తీసుకోని గర్భిణుల సంఖ్య 140 అని, వీరందరికీ ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర దనస్సు కార్యక్రమం ద్వారా టీకాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

## ప్రభుత్వ పథకాలన్ని ఉన్న వాళ్లకేనా

**- కనుకులలో ఎమ్మెల్యే దాసరికి చుక్కెదురు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ప్రభుత్వ పథకాలు అన్ని ఉన్న వాళ్లకేనా అని, నిరుపేదలకు ఇవ్వరా అంటూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కనుకుల, మారుతినగర్ గ్రామంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేపట్టిన గ్రామదర్శిని కార్యక్రమంలో మహిళలు ఎమ్మెల్యేను నిలదీశారు. మాకు స్థలాలు కూడా లేవని, పథకాలన్ని ఉన్న వారికి అందిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేయగా, ఎమ్మెల్యే దాసరి సదరు మహిళలతో రాద్దాంతం ఎందుకు చేస్తున్నారని, మీకు ఏం కావాలో సీదా చెప్పాలని అనడం కోస మెరుపు. మారుతినగర్‌లో తమకు త్రాగడానికి మంచినీరు కూడా దొరకడం లేదని, ఎంతో మందికి పెన్షన్లు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆన్‌లైన్ యాప్ ద్వారా డీఎస్సీ, ఎస్జీటి టీచర్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

బిసి స్టడీ సర్కిల్, హైదరాబాద్ ఆధ్వర్యంలోఆన్‌లైన్ యాప్ ద్వారా డీఎస్సీ, ఎస్టీటీ టీచర్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ అందించనున్నట్లు, ఈ ఉచిత శిక్షణ కోసం అక్టోబర్ 12లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని డీఎస్సీ టీచర్‌ఉద్యోగాలుకు ప్రిపేర్ అవుతున్న బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈబిసి అభ్యర్థులు ఈ ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని, ఈ శిక్షణలో 100 మందికి అవకాశం ఉంటుందని, శిక్షణకు బీసీలకు 75, ఎస్సీలకు 15, ఎస్టీలకు 5, ఈబిసిలకు 5శాతం అవకాశం ఉంటుందని, ఉచిత ఆన్‌లైన్ శిక్షనకు అభ్యర్థులు ఈ నెల 12లోగా బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ కార్యాలయంలో కుల ధ్రువీకరణ, క్యాస్ట్, ఇన్‌కం, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్స్, డీఎస్సీ ఆప్లై చేసిన పేపర్, నాలుగు పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 0878-2268686 నందు సంప్రదించాలని జె.రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# అర్హులందరికీ గృహలక్ష్మీ పథకం వర్తింపజేస్తాం

**ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని, అర్హులైన వారందరికీ గృహలక్ష్మీ పథకం వర్తింపజేస్తామని కోరుట్ల ఎమె మ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన వికలాంగురాలు నజియాబేగం స్కూటీని, మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన యాభై మంది లబ్దిదారులకు గృహలక్ష్మీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంతో పాటూ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అర్హులైన వారికి గృహలక్ష్మీ పథకం కింద ఎంపిక చేసి పత్రాలు అందించామన్నారు. వికలాంగులకు సైతం ద్విచక్రవాహనాలు, రూ. 4వేల పెన్షన్‌లు అందిస్తూ వారికి అండగా ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీటీసీ కృష్ణారెడ్డిలతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లను పరిష్కరించడంతో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది

కోరుట్ల, ప్రభాతవార్త

గత 14రోజుల నుండి ఆశావర్కర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆశావర్కర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పద్మ తెలిపారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆశావర్కర్లు చేపడుతున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున ్న పారితోషికాలను రూ. 18వేల పెంచి, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగభద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5లక్షలు, రిటైర్మెంట బెనిఫిట్స్ రూ. 5లక్షలు, సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింపజేయాలన్నారు. ఆశాలకు పనిబారం తగ్గ ంచాలని, జాబ్ చార్ట్‌ను విడుదల చేయాల



న్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు జ్యోతి, మమత, రాధిక, సంజీవరాణి, రాజేశ్వరి, కావేరి, గంగాభవాని, మమత, అన్నపూర్ణలతో పాటూ పలువురు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం సభ ..కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్

జూలపల్లి,ప్రభాతవార్త :

ముదిరాజ్ కులస్థుల ఆత్మీయ సమ్మేళనం సభ,ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండలం నుండి ముదిరాజ్ నాయకులు, యువకులు కులస్థులు పెద్ద ఎత్తున జన సందోహంతో బస్సు వాహనాల్లో తరలివెళ్లారు. జూలపల్లి మండలం నుండి వడుకాపూర్, కాచాపూర్,తేలుకుంట,పెద్దాపూర్,కుమ్మరికుంట, జూలపల్లి,చీమలపేట నుండి 3000 మంది ముదిరాజ్ నాయకులు తరలివెళ్తున్నామని జూల పల్లి మండల ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు జెట్టి సతీష్ పేర్కొన్నారు. జెట్టి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌లు 60 లక్షల మంది ముదిరాజ్‌లు ఉండగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ముదిరాజులను అణచివేసి కుట్ర పన్నుతున్నదని దానికి విరుద్ధంగానే ముదిరాజులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారని ఐక్యత సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీలైతే ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తాయో ఆ పార్టీలకు మద్దతుగా నిలుస్తామని జెట్టి సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ కనకట్ల స్వామి,విలేజ్ జనరల్ సెక్రెటరీ తీగల రమేష్,విలేజ్ డైరెక్టర్లు జెట్టి రాజయ్య, జెట్టి



వెంకటేశం,నాయకులు దావర్ణ రాజయ్య, కనకట్ల కొండయ్య, సంపత్,రాజు,కుమార్,బద్రి,కనకట్ల ఆంజనేయులు,జెట్టి రాజు,జెట్టి సంపత్,కనకట్ల అనిల్,ప్రవీణ్,హరీష్,కుందేళ్ళ శ్రీనివాస్,జెట్టి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం .. కారు గుర్తు ఓటేయండి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త



పెద్దపల్లి నియోజకవర్గంలో గత తొమ్మిదిన్నర ఏళ్లలో అభివృద్ధి చేశామని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మరోసారి సహకరించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి పుష్పలత అభ్యర్థించారు. ఆదివారం కాల్వశ్రీరాంపూర్ మండ కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. దేశంలో ఎక్కడాలేని పథకాలను సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేసి ప్రతి నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపారన్నారు. నియోజకవర్గంలోని ఆరుమండలాలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం వేలాది కోట్లు వెచ్చించినదన్నారు. అధికారం కోసం మాయమాటలు చెబుతారని నమ్మి ఓటేస్తే మోసపోతామన్నారు. రాబోయేది బిఆర్‌ఎస్ ప్రభుత్వమేనని పెద్దపల్లిలో ఎగిరేది సైతం గులాబీ జెండా మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పిటిసి వంగళ తిరుపతి రెడ్డి,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,కో ఆప్షన్ ఇబ్రహీం,సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు,ఎంపిటిసి సువర్ణ చంద్రు,ఉపసర్పంచ్ కరుణాకర్‌రావు,మండల మహిళా అధ్యక్షురాలు మానస,గ్రామశాఖ అధ్యక్షులు సారంగపాణి, నాయకులు ఖదీర్,గ్రామ పాలక వర్గంతో పాటు బిఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ముదిరాజుల ఆత్మగౌరవ సభ కదిలిన మండల ముదిరాజులు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఆదివారం సికింద్రాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించే ముదిరాజుల ఆత్మగౌరవ సభకు పెద్దపల్లి ముదిరాజ్ యువ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎలిగేడు మండలం నుండి ఒ క వెయ్యి మంది తరలివెళ్లారు. ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు రాయలవేణి శ్రీనివాస్ సారథ్యంలో సికింద్రాబాద్‌కు తరలి వెళ్లినట్లు ఆయన తెలిపినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్‌ఎస్ ప్రభుత్వం ముదిరాజులను అణిచివేతకు గురిచేస్తూ వారి ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నందున ముదిరాజల సత్తా చాటాలని సికింద్రాబాద్‌లో ముదిరాజుల ఆత్మగౌరవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మండల నుంచి ముదిరాజు నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లారు.



# చొప్పదండి వార్త



## పటేల్స్ యూత్ అధ్యక్షునిగా పుప్పాల నాగరాజు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ట పట్టణ పటేల్స్ యూత్ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన సేవాదళ్ అధ్యక్షుడు, సామాజిక సేవకుడు పుప్పాల నాగరాజు నియమితులయ్యారు. పట్టణంలోని పటేల్స్ యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో ఉపాధ్యక్షులుగా పూదరి మహేష్, ప్రధాన కార్యదర్శిగా జాప రామ్‌నివాస్, కోశాధికారిగా శ్రీరాములు క్రాంతి, సహాయ కార్యదర్శిగా శ్రీరాముల అక్షయ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాగరాజు మాట్లాడుతూ పటేల్స్ యూత్ బలోపేతానికి యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టామని, మరిన్ని కార్యక్రమాలు చేపడుతామన్నారు.

## ప్రజల ఆరోగ్యాలకే ప్రభుత్వం ప్రాధన్యత అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

పెగడపల్లి - ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలకే ఎక్కువ ప్రాధన్యత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. పెగడపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ మండల, పరిసరాల గ్రామాల ప్రజలకు అంబులెన్స్ ఆందుబాటులోకి వచ్చిందని దినీనీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎంచ్‌వో పుప్పాల శ్రీధర్, జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, నందగిరి, నంచర్ల వ్యవసాయ సహాకార సంఘాల అధ్యక్షులు కర్ర భాస్కర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు ఇరుగురాల ఆనందం, కోరుకంటి రాజేశ్వర్ రావు, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, నెరువట్ల బాబుస్వామి, బాలసాని శ్రీనివాస్ గౌడ్, మేరుగు శ్రీనివాస్, బొమ్మెన స్వామి, ఉమ్మెంతుల భాస్కర్ రెడ్డి, సాయిని రవి, ఇనుగండ్ల మోహన్ రెడ్డి, అందె వెంకటేశం, మాదారపు కర్ణాకర్ రావు, వెల్మ సత్యనారయణ రెడ్డి, గండ్ర పవీణ్ రావు, రహీం,షేక్ షఖీల్, సోల్లేటి సంతోష్, ఇరుగురాల అజేయ్, పలుమారు విజయ్‌యాదవ్, తోడేటి లోకేష్, సంజీవ రెడ్డి, నాగుల రాజశేఖర్ గౌడ్, బత్తుల ప్రదీప్, తడగొండ సాగర్, జేరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలకు అధికార యంత్రాంగం సన్నద్దంగా ఉండాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

రానున్న అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్దంగా ఉండాలని, ఎన్నికల కమీషన్ నిబంధనలను, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, నియమావళిపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని, ఈ సందర్భంగాఆ ఒకటి నుంచి ఇరవై మూడు చాప్లను చాప్టర్ వైస్ గా సంబంధిత అధికారులు ఒక్కొక్కరిని వివరంగా జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

# రాబందుల పథకంగా దళితబంధు : మండవ వెంకటేశ్వర్లు

## - తాళ్లమొల్కాపురంలో దళితుల ర్యాలి

*గరిడేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త*

దళితబంధు పథకం రాబందుల పథకంగా మారిందని తెలుగుదేశం పార్టీ హుజుర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లుగౌడ్ ఆరోపించారు. మండలంలోని తాళ్లమొల్కాపురం గ్రామంలో ఆదివారం దళిత బందు పథకం ఎంపికలో అవకతవకలు జరిగాయంటు దళితులు ర్యాలి నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలికి సంఘీభావం తెలుపుతు ఆయన మాట్లాడారు. తాళ్లమొల్కాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, గ్రామసర్పంచు బినామీలకు, ఎమ్మెల్యే అనుచరు లకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. దళితులందరికి ఇస్తామని చెప్పి కొంతమందికే పథకం అమలుచేసి అదికూడ వారికి అనుకూలమైన వారికి ఇవ్వటం అన్యాయమన్నారు. దళితుల కుటుంబాల మధ్య చిచ్చు పెడుతున్న ఈపథకానికి ఎంపిక చేసిన యూనిట్లను వెంటనే రద్దు చేసి గ్రామసభల ద్వారా లబిదారులను ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ర్యాలికి కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వట్టికూటి బాబు, టిడిపి రైతుసంఘం అధ్యక్షులు వట్టికూటి అంజయ్య, వట్టికూటి లింగయ్య, మండవ శేషయ్య, పెండెం ధనంమూర్తిలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన దళితులు కోట సాలయ్య, పోలేపల్లి రాంబా బు, కత్తి వెంకటేశ్వర్లు, కత్తి సైదులు, కుర్రి పీటర్, నకిరకంటి వీరస్వామి, కోట సుధాకర్, కోట గోపి, అవిరేని అంజయ్య, మహేష్, జానయ్య, అబ్బి, వంశీ, అబ్బురం, సాయి, రామకృష్ణ, కాశమ్మ, శకుంతల, మచ్చ పద్మ, కోట ధనమ్మ,జానమ్మ, కోటమ్మ, లలిత, గురవమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రాయినిగూడెంలో మహిళల రాస్తారోకో

## – దళితబంధు పథకంలో లబ్ధిదారుల ఎంపికపై నిరసన

*గరిడేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త*

మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ఆదివారం సాయంత్రం దళిత మహిళలు రాస్తారోకో నిర్వహించారు. రాయినిగూడెం గ్రామానికి దళితబంధు పథకం కింద 14మందిని ఎంపిక చేశారని లబ్ధిదారుల ఎంపికలో దళారులకే పెద్దపీట వేశారని మహిళలు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి నిజంగా పనిచేసిన వ్యక్తులు కనుమరుగవుతున్నారని నిరుపేద కుటుంబాలకు చెందిన అనేక మంది అర్హులై ఉన్నప్పటికి వారిని కాదని దళారులు చెప్పిన వారిని ఎంపికచేశారని వారు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి ఆదరణలేని సమయంలో గ్రామశాఖ అధ్యక్షులుగా సంవత్సరాల తరబడి పనిచేసిన వ్యక్తి నేడు దళితబంధు పథకానికి అర్హతలేని వ్యక్తిగా మిగిలిపోయారని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో పేదోడు పేదవాడిగానే ఉంటున్నారని దళితబంధు పథకం ఎంపికను వ్యతిరేకిస్తు కోదాడు - మిర్యాలగూడ రహదారిపై మహిళలు రాస్తారోకో నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో దోసపాటి సంపూర్ణ రాంబాయి, మౌనిక, సైదమ్మ,మైసమ్మ, రమణ, వీరకుమారి, తిరపమ్మ, బుజ్జమ్మ, కామేశ్వరమ్మ, నాగమణి, ధనమ్మ, లాజరమ్మ, పద్మ, నాగమణి, మరియమ్మ, శైలజ, విమల, లచ్చమ్మ, వెంకరత్నం, లిమిక్య, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 8:*



హాలియాలో ఏర్పాటు చేసిన కుందూరు జైవీర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిరుమలగిరి గ్రామ సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ బుర్రి రాంరెడ్డి, నిడమనూరు మండలం నుంచి మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, ముప్పారం చాపల చైర్మన్ కట్ల సైదమ్మ, మాడ్గులపల్లి మండలం నుంచి జెర్రిపోతుల సైదులు, పగిడి వెంకన్న, పోలేబోయిన బిక్షంయాదవ్, గుర్రంపోడు మండలం నుంచి బీఅర్ఎస్ యూత్ అధ్యక్షులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, అనుముల మండలం నుంచి చింతగూడెం గ్రామానికి చెందిన పిల్లి బాలకృష్ణ, కూరాకుల అశోక్, అనుముల గ్రామం నుంచి పోలే మధుసూదన్, పార్టీలో చేరగా వారికి జానారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి స్వాగతించారు.

# హైద్రాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 8 పభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలాన్ని హైద్రాబాద్ తరహాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం నిరంతరం పాటుపడుతన్నామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టపాక గ్రామంలో ఏర్పాటు చేసిన గృహ లక్ష్మీ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులో గత 10 నెలల కాలంలో రూ.550 కోట్ల నిధులతో వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులను కేటాయించి హైద్రాబాద్ తరహాలో అభివృద్ధి చేయడం కోసం శక్తిం వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యరమకంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపిడిఓ రాములు, తహాశీల్దార్ కృష్ణ, సర్పంచు సామల భాస్కర్, ఎంపిటిసి మర్రి వసంత నర్సి రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారురులు తదితరులున్నారు.

# పట్టణాల అభివృద్దే బీఅర్ఎస్ లక్ష్యం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 8:*



పట్టణలు, గ్రామాల అభివృద్దే ధ్యేయంగా బీఅర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. అదివారం అనుముల మండలం పేరూరు గ్రామంలో ఎమ్మెల్సీ నుండి మంజూరైన ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మాణ పనులను అయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేసీఅర్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు రావుల చినబిక్షం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రావుల రాంబాబు, షేక్ మున్నా, పోషం శ్రీనివాస్‌గౌడ్, మనాది పురుషోత్తం యాదవ్, సర్పంచ్‌లు కిరణ్, రామునాయక్, బొమ్ము సైదులు,యాదవ్, లక్ష్మణ్ నాయక్, అంజాద్‌ఖాన్, అవుల సైదులుయాదవ్, మనాది శేఖర్ యాదవ్, పసుల శ్రీనుయాదవ్, పసుల శ్రీరాములుయాదవ్, బూరుగు సైదులు, షేక్ జానీ, కరీ,ం జలీల్‌పాషా, మక్బూల్, మధుచారి, అవుల శ్రీనివాస్, బీమా నాయక్, రమేష్, హైమద్ అస్గర్, కొట్టాల శ్రీను పాల్గొన్నారు.

# జియాపల్లి గ్రామ మహిళలను మోసం చేసిన ఎమ్మెల్యే పైళ్ల : బిజెపి నేత గూడూరు

*బీబీనగర్, అక్టోబర్ 8 పభాతవార్త*



బీబీనగర్ మండలం జియాపల్లి గ్రామ మహిళా సంఘాలకు కేటాయించిన స్థలంలో అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరిపి డబ్బులు దండుకుంటున్న ఎమె మ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అనుచరులు, సర్పంచు, ఎంపిపిలపై చర్యలు తీసుకోక పోవడం, సదరు స్థలంలో పాల శీతలీకరణ భవన నిర్మాణం కోసం శంఖుస్థాపన చేయడం పట్ల బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు స్థలాన్ని ఆదివారం ఆయన సందర్శించి పరిశీలించారు. బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అండ దండలతో అక్రమాలకు పాల్పడుతున్నారని, మహిళా సంఘాలకు కేటాయించిన స్థలంలో పాల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం దారుణమన్నారు. మండలంలోని అధికారులు ఎమ్మెల్యేకు కొమ్ము కాస్తున్నారన్నారని ఆరోపించారు. మహిళా సంఘాలకు కనీస సమాచారం లేకుండా వారిని అవమాన పర్చారన్నారు. మహిళా సంఘాలకు కేటాయించిన స్థలంలో ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే భవన నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, జియాపల్లి బూత్ అధయ క్షులు సంగీతం చంద్రమౌళి, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు సాయి, వెంకటేష్, శేఖర్, శ్రీనివాస్, క్రిష్ణ, బాలరాజు, వినయ్, వేణు, రవీందర్, సాయి, మహిళా సంఘాల ప్రతినితులు తదితరులున్నారు.

# ఎన్నికల జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రాల ఏర్పాటు

*జన్నారం రూరల్, ప్రభాతవార్త*

జన్నారం మండంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఎన్నికల జిల్లా తనిఖీ కేంద్రాలనె ఏర్పాటు చేశారు. జన్నారం ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో మండలంలోని కలమడుగు ఇందనపల్లి గ్రామాల వద్ద ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధన ప్రకారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జిల్లా మండలానికి నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల సరిహద్దు ఇందనపల్లి వద్ద ఒకటి జగిత్యాల జిల్లా సరిహద్దు కలమడుగు వద్ద ఒకటి సరిహద్దు తనకి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా కోడి గిరిబాబు

*చండూరు,8అక్టోబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కోడి గిరిబాబు పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను అధ్యక్షుడుగా ఎన్నిక చేసిన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మశాలిల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు.ఇతను చండూరు సర్పంచ్‌గా 5సంవత్సరాలు పనిచేశారు. అంతేకాకుండా ప్రస్తుతం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

# స్నేహితునిపై బ్లేడుతో దాడి కేసు నమోదు

*నాగార్జునసాగర్, అక్టోబర్08, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో స్నేహితునిపై బ్లేడ్‌తో గొంతుకోసిన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేది 7.10.2023 సాయంత్రం 7.30 సమయంలో స్థానిక బుద్ద వనంలో పర్యవేక్షకుడిగా పనిచేస్తున్న పుట్టపాక విష్ణువర్ధన్ (28) పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. తాను విధులు నిర్వర్తిస్తుండగా సాయంత్రం 5 గంటలకు హిల్ కాలనీకి చెందిన తన చిన్ననాటి స్నేహితుడు అయిన నల్లగంతుల నితిన్ అనే వ్యక్తి ఫోన్ చేసి రమ్మని పిలవగా విష్ణువర్ధన్ అక్కడికి వెళ్లేసరికి అతను మద్యం తాగుతూ, తన గురించి చెడు ప్రచారం చేస్తున్నాడని నేపంతో మనసులో పెట్టుకొని గొడవ పెట్టుకోవడంతో ఇద్దరికి వాగ్వాదం జరిగి మద్యం మత్తులో నితిన్, తన దగ్గర ఉన్న బ్లేడు సహాయంతో విష్ణువర్ధన్ మెడపై కోసి పారిపోవడం జరిగింది. ఇట్టి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి నిందితుడిని ఆదినములోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై సంపత్ తెలిపారు.

# బిడి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

వేములవాడ, ప్రభాతవార్త.

బిడి కార్మికులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని, సిఎం కెసిఆర్ నాయకత్వంలో కార్మికుల సమస్యలన్ని పరిష్కారం అవుతాయని, బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహా రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వేములవాడ పట్టణంలోని 15వ వార్డు సంతోష్ నగర్‌లో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు ఆధ్వర్యంలో బిడి కార్మికులు, స్థానికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ లక్ష్మీనర్సింహా రావు వేములవాడకు రావడం చాలా ఆనందంగా ఉందని, వారు రావడం అదృష్టంగా భావిస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, చల్మెడను భారీ మెజారిటీతో గెలుపించుకొని, తమ పెండింగ్ పనులను పూర్తి చేయించుకుంటామని అన్నారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ బిడి కార్మికులందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడంతోపాటు ఇండ్లల్లో డ్రైనేజీ, విద్యుత్, ఇతర అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గృహలక్ష్మి నిరంతరం ప్రక్రియ అని, అర్హులందరికీ నూటికి నూరు శాతం గృహలక్ష్మి పథకం అమలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పటికే ఎన్నో సమస్యలను పరిష్కరించుకున్నామని, వచ్చే 5 ఏళ్లల్లో మిగతా సమస్యలన్ని పరిష్కరిస్తామని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి



చేయలానే సంకల్పంతో మీ ముందుకు వస్తున్నామని, ఐకమత్యంగా వేసే ఓట్లు అన్ని తమ బాధ్యతను మరింత పెంచుతాయని అన్నారు. వారి వెంట ఎంపిపి బండ మల్లేశం యాదవ్, రైతు బంధు సమితి పట్టణ అధ్యక్షుడు లైశెట్టి మల్లేశం, కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, సెస్‌మాజీ డైరెక్టర్ రామ తీర్థపు రాజు, నాయకులు గజానంద రావు, గుడూరి మధు, గోపు బాలరాజ్, ముద్రకోల వెంకన్న, రాజేశం గౌడ్ తదితరులున్నారు.

# ఒప్పందం చేసుకున్న మిగిలిన టెక్నీషియన్, ఈపి ఆపరేటర్ డెసిగ్నేషన్లకు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

గతంలో సింగరేణి సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘం తెలంగాణ గుర్తింపు కార్మిక సంఘంతో సహా అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపుపై స్పందించి సింగేణి యాజమాన్యం కార్మిక సంఘాలతో ఏప్రిల్ 19,2022న జరిగిన చర్చల్లో మైనింగ సిబ్బందికి, టెక్నికల్ సూపర్ వైజర్లకు ఫోర్మెన్లకు అదే రకంగా టెక్నిషియన్స్ కు, ఈపి ఆపరేటర్స్ కు మెడికల్ అండ్ పిట్ అయితే సూటబుల్ జాబ్ ఇవ్వడానికి ఒప్పందం జరిగిందని, దానికి అనుగుణంగా సింగరేణి యాజమాన్యం మైనింగ్ సిబ్బందికి, టెక్నికల్ ఫోర్‌మెన్స్ కు సంబంధించిన సర్క్యూలర్ మాత్రమే జారీ చేయడానికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. వెంటనే గతంలో జరిగిన ఒప్పందం మేరకు టెక్నిషియన్స్, ఈపి ఆపరేటర్లకు సంబంధించిన సర్క్యూలర్‌ను వెంటనే విడుదల చేయాలని, లేనిచో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగాపెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. సింగరేణి యాజమాన్యం గతంలో వలే కాకుండా కొన్ని తొత్తు సంఘాలకు ఎన్నికల్లో లబ్ధి చేకూర్చే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని అన్నారు.

# కట్టె లోడు ట్రాక్టర్ ఢీ కొట్టిన ఘటనలో తల పగిలి రైతు మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఆదివారం రోజున రాత్రి సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన కర్నె రాజయ్య (60) అనే రైతు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాజయ్య తన వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి తన సైకిల్ మీద వెళ్తున్న క్రమంలో గ్రామపంచాయితీ సమీపంలోకి రాగానే ఎదురుగా కట్టె లోడుతో వస్తున్న ఎస్02యూసి1071 నెంబర్ గల ట్రాక్టర్ సదరు రైతును ఢీకొట్టడంతో తల పగిలి అక్కడిక్కకడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనలో కారణమైన ట్రక్టర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు, మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు



హెడ్‌కానిస్టేబుల్ రమేష్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నట్లు తెలిసింది. మృతికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌ను, యజమానిని గుర్తించి కఠినంగా శిక్షించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో ఈనెల 10న ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. అదివారం క్యాంపులోని రాజీవ్‌స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించారు. అయన వెంట మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నల్లమోతు సిద్ధార్థ, చైతన్య, వింజం శ్రీధర్‌లున్నారు.



# రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మధుసూదన్

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన రేపాల మధుసూధన్ ఎన్ని కయా ్యరు. అదివారం పట్టణంలోని స్థా నిక ఎమ్మెల్యే క్యాంపు కాం ్యాల య ంలో రేపాల మ ధుసూధన్‌ను ఎమ్మెల్యే భా స్కర్‌రావు, తెల ంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్ల గొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసియా ఖండంలోనే రైస్ మిల్లులకు ప్రసిద్దిగాంచిన మిర్యాలగూడలో పరిశ్రమ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), గార్లపాటి ధనమల్లయ్య, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, గార్లపాటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

త్రిపురారం,8అక్టోబర్,ప్రభాతవార్త:



రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ బాస్కర్ నాయక్,ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణులు భారీ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు.అదేవిదంగా మండలంలోని పలు గ్రామాలనుండి భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజాప్రతినిధులు ,పార్టీశ్రేణులు, అభిమానులు పార్టీ చేతబూని జైకాంగ్రెస్,జై జానా,జయవీర్‌రెడ్డి నాయత్వం వర్థిల్లాలి అంటూ నినదిస్తూ మండల కేంద్రంలో చేపట్టిన భారీ ర్యాలిని ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్పీటిసి ధనావత్ భారతిలు జెండా ఊపి ప్రారంభించారు.అంతకుముందు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పిబి రవి , గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడినడ, పిబి శ్రీనివాస్, చిలుముల శీను,అమరేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్,పద్మ,బాలకృష్ణ,వెంకట్రామ్ నాయక్, పలువురు స ర్ప ంచ్ లు, ఎంపిటిసిలు,తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి బిఎల్ఆర్ ఆభయహస్తం

వేములపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన పుట్టల మల్లయ్య గత కొంతకాలంగా అనా రోగ్యంతో నడవలేక మంచంలో పడు కొని బాధపడుతున్నారు. ఏ పనిచేయలేని స్థితిలో కుటుంబ పోష ణకు ఇబ్బంది పడుతున్న వి షయం తెలుసుకున్న మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పక్షనేత బిఎల్ఆర్ మల్య్య కుటుంబ పోషణకు నెలరోజులకు సరిపడా కిరాణం సామాగ్రి, బియ్యం అందించడం జరిగింది. ఈ కార ్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షుడు పుట్టల శ్రీనివాస్, వేములపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పుట్టల పెద్దవెంకన్న, మండల యూత్ నాయకులు మాతంగి చంటి, మండల కాంగ్రెస్ నాయకులు పగడాల వెంకన్న, పెద్దపంగా రాము, పగడాల శ్రీను, పగడాల సుధాకర్, పుట్టల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో హోంగార్డ్ మృతి..రూ.20వేల అర్థిక సహాయం

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

గుండెపోటుతో మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన హోంగార్డ్ వెంకటేశ్వర్లు మృతి చెందారు. జిల్లా ఎస్పి అపూర్వరరావు అదేశాలసారం నల్లగొండ అర్ఐ నాసికర్ల నరేష్ వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం 20వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ హోంగార్డ్ ఇంచార్జి, హెడ్‌కానిస్టేబుల్ రాంబాబు, మిర్యాలగూడ సబ్ డివిజన్ అధ్యక్షులు కోడిరెక్క కిరణ్‌కుమార్, నర్సింహ, కొండల్, గోపి, మధు, రమణ, హతిరామ్, వనం వెంకట్, అక్రమ్‌లు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. అనితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

మంథని వార్త



# బహుజనులకు సముచిత స్థానం బిజెపితోనే సాధ్యం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాలకు బహుజనులకు సముచిత స్థానం భారతీయ జనతాపార్టీతోనే సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎక్లాస్‌పూర్ ,బెస్లెపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 80మంది మహిళలు వివిద పార్టీల నుండి బిజెపిలో చేరగా వారికి పార్టీ కార్యలయంలో సునీల్‌రెడ్డి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పటానికి ఈ చేరికలే నిదర్శనమన్నారు. బిజెపి పార్టీ ద్వారనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల ద్వార మంథనిలో జరగిన అబివృద్ది శూన్యమన్నారు. ఈ సారి రాష్ట్రంలో మంథనిలో బిజెపి జెండా ఎగురవేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది పోతవేణ క్రాంతికుమార్, మండల అధ్యక్షుడు



రాజేందర్,మహిళా అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక, నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్, బూడిద తిరుపతి, ఎల్క సదానందం, ఆరె ఓదెలు, బోసెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా మహోత్సవాలను విజయవంతం చేయండి

**విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి**

మంథని - ప్రభాతవార్త

ఈనెల 29న మంథనిలో జరుగనున్న విద్యామహోత్స వాలను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. ఆదివారం విద్యార్థియువత కార్యాలయంలో విద్యామహోత్స వాలకు సంబంధించిన పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథని హైస్కూల్ 121 వసంతోత్స వాల క్రమంలో ఆహ్వాన పత్రికలను అవిష్కరించటం జరిగిందని ఈ వేడుకల్లో పూర్వవిద్యార్థులందర పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 1903-04న విద్యాసంవత్స రంలో ఆరంభమైన ఈ హైస్కూల్ ప్రస్తుత విద్యాసంవత్స ర 2023-24 నాటికి 121 సంవత్స రాలు పూర్తి అవుతున్నాయని ఆయన అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యాచరిత్రలో అత్యధికులైన విద్యావంతులు మంథని నుండే ఉన్నారని దేశవిదేశాల్లో



అనేక మంది విద్యార్థులు ఉన్నత పదవుల్లో ఉన్నారని ఆయన అన్నారు. ఇక్కడి గడ్డపైన చదువుకున్న పూర్వవిద్యార్థుల గురువులు విద్యారంగ సేవలు అందించిన వారు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాటి బుచ్చయ్యగౌడ్, పోఒడ్డి వెంకటరెడ్డి, మాడిశెట్టి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# ట్రినిటీలో నూతన విద్యా విధానంపై వన్డే అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఐక్యూఎసి ఆధ్వర్యంలో న్యాక్ సి వోస్ పీవోస్ మ్యాపింగ్ అండ్ అటైన్మెంట్ అనే అంశంపై ఆదివారం వన్డే వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ వెంకట శివ న్యాక్ ఎక్స్పర్ట్, ప్రొఫెసర్ నరసరావుపేట గుంటూరు ఇంజనీరింగ్ కాలేజీ వారిచే ఉపాధ్యాయులకు ప్రతీ ఒక కాలేజీ న్యాక్, ఎన్‌బిఎ అక్రిడేషన్ పొందే క్రమంలో సిఓఎస్ పీవోస్ మ్యాపింగ్, అటైన్మెంట్ అవుట్ కం బేసిడ్ ఎడ్యూకేషన్ యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన 75 మంది ఉపాధ్యాయులూల్గొని అవుట్ కం బెస్ట్ ఎడ్యూకేషన్ ప్రాముఖ్యత క్షుణ్ణంగా నేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళావాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ తమ కళాశాల రానున్న కాలంలో న్యాక్ అక్రిడేషన్, ఎన్‌బిఎ అక్రిడేషన్ పొందే క్రమంలో తమ కళాశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ లేటెస్ట్ టెక్నాలజీపై అవగాహన కల్పించాలని ఒక ముఖ్య ఉద్దేశ్యంతో తమ కళాశాల చైర్మన్ దాసరిప్రశాంత్ రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు రూపందిస్తున్నారని, తద్వారా ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి నూతన విద్యా



విధానాలు, వాటి ప్రాముఖ్యత తెలుసుకోవడం జరుగుతుందని, తద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి సృజన్మాతకత కలిగిన విద్యను అందించడానికి వీలుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంల అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్, విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్, డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ కౌశల్య, రాంమోహన్, స్వాతి, ప్రభాకర్, డాక్టర్ శ్రీధర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలటంగాణ ప్రజలు ఏళ్లుగా ఎదురు చూస్తున్న జాతీయ పసుపు బోర్డును, కేంద్రీయ గిరిజన యూనివర్శిటీ రెండు ప్రతిష్టాత్మక నిర్ణయాలు ప్రధాని మోడీ ప్రకటించడం పట్ల పెద్దపల్లి బిజెపి శ్రేణులు హర్సం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజం మహంత కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి, శీలారపు పర్వతాలు బిజెపి శ్రేణులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సామాన్యుల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి పాటు పడుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీకి ఓటు వేసి అధికారం కట్టబెట్టాలనికోరారు. ఈ కార్యక్రమంలోపార్లమెంట్ విస్తారక్ సురేష్ జీ, తంగెడ రాజేశ్వర్ రావు, మాజీ సర్పంచ్‌లు కట్కూరు సత్యనారాయణ రెడ్డి, కందునూరి ప్రమోద్, మేకల కార్తీక్, బిజెపి నాయకులు సోడాబాబు, మోర మనోహర్, బొ ద్దు పల్లి అంజి, ముంజ రా జేంద్ర ప్రసాద్, ప్రభ ాకర్, ఒల్లెల తిరు పతి,



సయ్యద్ ఫయాజ్, కల్వల శ్రీనివాస్ రెడ్డి, మోసంపల్లి శ్రీధర్, లింగంపల్లి కరుణాకర్, వైద తిరుపతి, వేల్పుల రమేష్, వంశీ, పిట్ట వినయ్, బొద్దుపల్లి కుమార్, గుమ్మడి లక్ష్మణ్, గాజే భాస్కర్ రెడ్డి, ఎడ్ల సతీష్, రావిచెట్టు కుమార్, రేండ్ల వేణు, కసర్ల రాంరెడ్డి, సంజీవ్, తిరుపతి, సంతోష్, మనోహర్, సతీష్ తదితరులున్నారు.

# గృహలక్ష్మి పథకంతో పేదింటి కళ సహకారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఇళ్లులేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిప గృహలక్ష్మి పథకంతో పేదింటి కళ సహకారం కానున్నట్లు గ్రామ సర్పంచ్ మోతే రాజిరెడ్డి అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామంలోని 30 మంది గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, స్థలం ఉండి నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్న నిరుపేదలకు గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం ప్రభుత్వం అందచేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో మంజూరైన పలువురు లబ్దిదారులకు ప్రొసీడిండ్ పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు రామాంజనేయగౌడ్, నాయకులు కమ్మరి రాజరాంలతో పాలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సముద్రలింగాపురంలో కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎంపిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామంలో కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ కమిటి అద్యక్షులు హమీద్ అధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామశాఖ అధ్యక్షునిగా కూరెల్లి రాంచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా మానుక రాములు, ఎర్ర వేణుగోపాల్‌గౌడ్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షునిగా పొందుర్తి సత్తనారాయణ, యూత్ అధ్యక్షుడిగా సంతోష్‌గౌడ్‌లతో పాటు వివిధ శాఖల అధ్యక్షులను నియమించారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షలు దొమ్మాట నర్స య్య, ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు రామచంద్రరెడ్డి, గుర్రం రాజాగౌడ్, ఎంపీటీపీ పర్శరాములుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఆడ పడుచులకు పండుగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పలువురు మహిళలకు అందచేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ శ్రీహరి ఎల్‌డిసి శిరీష, సీఈఓ పద్మలతో పాటు ఐకేపీ విఓలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. వివిధ గ్రామాల పంపిణీ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**- పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి - అధికారులు ప్రతిరోజు తనిఖీలు చేయాలి**
**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో 1 కోటి రూపాయలతో ఆదివారం అంతర్గాం నుండి తాటిపల్లి బైపాస్ బిటి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.70 లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. అనంతరం వడ్డెర కాలనీ గ్రామంలో రామాలయంలో రూ.5 లక్షలతో అదనపు పనుల అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సర్కారు బడులను సరికొత్త రూపులో తీర్చి దిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మన ఊరు మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులతో పాటు విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే మన ఊరు మన బడి కార్యక్రమ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 12 రకాల మౌలిక వసతుల కల్పన చేయడం జరిగిందన్నారు. మొదటి విడతలో జగిత్యాల నియోజకవర్గానికి 75 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో మొదటి దశలో 9123 పాఠశాల్లో 3498 కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ అని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ప్రతి ఆలయానికి నిధులు కేటాయించే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని ప్రేమిస్తూనే ఇతర మతాలను గౌరవించాలని మనవి. లౌకిక సామ్యవాద దేశమని అన్నారు. గతంలో అంతర్గాం గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉండేదని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాంపూర్ పంప్ హౌజ్ నుండి అంతర్గాం చెరువులోకి పైప్‌లైన్ ద్వారా నీరు తీసుకురావడం ద్వారా నేడు అంతర్గాం జలకలను సంతరించుకుందని, గంగపుత్రులకు ఉపాధి దొరికిందని, రైతులు, గీత కార్మికులు, ఆడబిడ్డలు, సంతోషంగా ఉన్నారని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో పట్టణంలో వాడవాడనా రహదారులు నిర్మించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి, సర్పంచ్ బోనగిరి నారాయణ, రాజమణిగంగాధర్, నాడేం రత్నమాల శంకర్, ఎంపిటిసి భూపెల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్‌లు, నోముల శేఖర్‌రెడ్డి, కుంచేపు నాగవ్వలక్ష్మణ్, ఎస్ఎంసి చైర్మన్ జోగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు స్వామిరెడ్డి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లీగల్ సెల్ నూతన కమిటీ ఏర్పాటు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ లీగల్ సెల్ నూతన కమిటీని ఆదివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియమించారు. అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది మేడ చక్రపాణి, ప్రధాన కార్యదర్శిగా జవ్వాజి శ్రీనివాస్, సలహదారులుగా జాగిరి రాజయ్య, ముచ్చకుర్తి కుమార్, దాదా సలాం, ఉపాధ్యక్షులు రాకం దామోదర్, నడిపల్లి కిషన్ రావు, దేశెట్టి అంజయ్య, కొప్పుల నరేష్ కుమార్, కోశాధికారులుగా ఎండి.ఉమర్, పి.ప్రవీణ్ కుమార్, జాయింట సెక్రటరీగా గోషిక ప్రకాష్, బోయిన శ్రీనివాస్, బాస అనురాధ, దుండె మల్లేష్, కాంపల్లి చంద్రశేఖర్, నూనె సత్యనారాయణ, గుజ్జేటి సత్యనారాయణ, సిరిమల్లే అనిల్, చీఫ్ ఆర్గనైజర్‌గా అచ్చ వేణు, చీఫ్ కో ఆర్డినేటర్‌గా ఎరుకల ప్రదీప్ కుమార్, ఆర్గనైజర్లుగా ముష్కె రవి కుమార్, వేల్పుల అరుణ్ కుమార్, గాలిపల్లి స్రావణ్, గుర్రాల రాజేందర్, జాగిరి రేణుక, చెలుకల పద్మ, కో ఆర్డినేటర్‌గా బోడ సమ్మయ్య, రాంటెంకీ శ్రీనివాస్, సిరిమల్లె అవినాష్, మెండే శ్రీధర్, సాన మురళీ, దూడపాక లింగస్వామి, ఇరుగురాల మహేందర్, కార్యవర్గ సభ్యులుగా కాంపల్లి లక్ష్మీనారాయణ, గాజుల రాజ్‌కుమార్, దామా సంతోష్, నలిగేటి సుజాత, గుడేపు వెంకటేష్, ఎస్.రామకృష్ణతోపాటు మరికొంత మంది ఉన్నారు. రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధికి పాటు పడటంతోపాటు బిఆర్ఎస్ గెలుపునకు అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీ నియామక పత్రాన్ని కమిటీ బాధ్యులకు అందజేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మొక్క అందజేసి, శాలువాతో సత్కరించారు.

# జెడ్పిటిసి బాధినేని ఆగడాలపై మండిపడ్డ బుగ్గారం ప్రజలు

**- మండల కార్యాలయాల గురించి మంత్రిని ప్రశ్నించిన గ్రామస్తులు, బిఆర్ఎస్ కార్యకర్తలు**
**- ప్రజా తిరుగుబాటు భయంతో ఇనుప ఫ్రేమ్‌కు శిలపలకం**

**బుగ్గారం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మండల కార్యాలయాల స్థలాల గురించి ఆదివారం గ్రామస్తులు, బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రశ్నించారు. బుగ్గారంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు మంత్రి కొప్పుల ఈశ్వర్ చేశారు. మండల కార్యాలయాలు, గ్రామ నడిబొడ్డున గల గడి స్థలంలో నిర్మించాలని గ్రామస్తులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను బస్టాండ్ లోని అంబ్కేదర్ విగ్రహం వద్ద నిలదీశారు. జెడ్పిటిసి బాధినేని రాజేంధర్ మండల కార్యాలయాల కోసం సూచించిన ఎదుల బోర్ల స్థలాన్ని గ్రామస్తులు వ్యతిరేకించారు. చేసేదేమి లేకమంత్రి సమాధానం చెప్పలేక మిగితా కుల సంఘాల అభివృద్ధి పనుల కోసం కారెక్కి వెళ్లారు. గ్రామస్తులు అంతా ముక్తకంఠంతో మంత్రి కార్యక్రమాలకు ఎవరూ హాజరు కావద్దని బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆగిపోయారు. జెడ్పిటిసి బాధినేని రాజేంధర్, ఎంపిపి బాధినేని రాజమణిలతో పాటు కొందరు ప్రజాప్రతినిధులతో మాత్రమే కార్యకర్తలు లేకుండా, ప్రజలు లేకుండా మంత్రి కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు అంబ్కేదర్ సంఘం భవనం వద్ద శంకుస్థాఫన చేసిన మంత్రిని ఏవి సార్ మీ దళితబంధు ఎవరికీ ఇచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ లోన్లు ఎక్కడ పాయే, మా దళితుల బ్రతుకులు ఏమిటని దళిత మహిళలు ప్రశ్నించారు. సమాధానం చెప్పలేక మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖం చాటేసుకొని, ఇక మీరే మాట్లాడుకొండి అంటూ వెళ్లి పోయారు. జెడ్పిటిసి బాధినేని రాజేంధర్ సూచించిన ఎదుల బోర్ల స్థలంలోనే ప్రజల తిరుగుబాటు భయంతో గద్దె కట్టకుండా దొంగ చాటుగా ఇనుప ఫ్రేమ్‌కు శిలాపలకం పెట్టి ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణం కోసం మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో ఆదివారం మండల ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేయించారు. తహశీల్దార్ అని కూడా సోయి లేకుండా ఎమ్మార్వో అని శిలాపలకంపై లిఖించడం సిగ్గు చేటని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల శంకుస్థాపనకు బుగ్గారం గ్రామస్తులు, కార్యకర్తలు హాజరు కాకపోవడం అధికార పార్టీ బిఆర్ఎస్‌కు తలనొప్పిగా మారింది. పలు విమర్శలకు దారితీసింది. బుగ్గారం గ్రామ పాలకులు, ప్రజాప్రతినిధులు గత మే నెల 5న నిర్వహించిన బుగ్గారం గ్రామ సభ తీర్మానాలకు తుంగలో తొక్కి గ్రామ ప్రజలందరి మనోభావాలను దెబ్బతీసి, అందరినీ నమ్మించి మోసం చేసి, బుగ్గారం గ్రామాన్ని బాధినేని రాజేంధర్‌కు తాకట్టు పెట్టారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.





# ఆన్‌లైన్‌లో రాజన్న ఆలయ అర్జిత సేవల టిక్కెట్లు



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ్య పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని అర్జిత సేవల టికెట్లను భక్తులకు ఆన్‌లైన్‌లో అందుబాటోలకి తెచ్చారు. ఆదివారం ఆలయ కార్యాలయంలో ఈవో కీష్ణ ప్రసాద ఆన్‌లైన్ వెబ్ సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాటడుతూ ఆర్జిత సేవల సదుపాయాల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచామని అన్నారు. రానున్న రోజుల్లో భక్తులకు మరిన్ని సదుపాయాలు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో హరికిషన్, సూపరింటెండెంట్ నాగుల మహేష్ ఉన్నారు.

## బొంది రాజ్ పుత్ సంక్షేమ సంఘానికి స్థలం కేటాయింపు,
# నూతన భవన నిర్మాణానికై వినతి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ వారి కుల సంఘమైన బొందిలి రాజ్ పుత్ సంక్షేమ సంఘం నూతన కమ్యూనిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలంతోపాటు నూతన కమిటీ భవనం నిర్మించాలని, అదేవిధంగా రాణా ప్రతాప్ సింగ వారసులైన బొందిలి కుల సంఘ సభ్యుల కోరిక మేరకు కరీంనగర్ పట్టణంలోని ఏదైనా ప్రధాన కూడలి వద్ద వారి విగ్రహాన్ని తెలంగాణ రాష్ట ప్రభుత్వం ద్వారా ఏర్పాటుకు సహకరించాలని తెలంగాణ రాష్ట పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి మంత్రి గంగుల కమలాకర్ సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణ రాష్ట ప్రభుత్వం ద్వారా త్వరలోనే స్థలం సేకరించి, భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్‌సునీల్ రావు, బొందిలి సంక్షేమ సంఘం సభ్యులు తదితరులున్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో అభివృది పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. రాజక్కపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో చేపట్టిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, జగదేవ్‌పేట ఆర్అండ్ బి రోడ్డు నుంచి పూలకు అంజి ఇంటి వరకు, దూరిశెట్టి శంకరమ్మ ఇంటి నుండి గొల్ల రాజేంధర్ ఇంటి వరకు ఎస్‌డిఎఫ్ రూ.10 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం, రూ.5 లక్షల నిధులతో మహిళ సంఘ భవన నిర్మాణం, వెల్గటూర్ మండల కేంద్రంలో రూ.70 లక్షలతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, గోదాం నిర్మాణానికి, వెంకటాపూర్ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి హైస్కూల్ వరకు సిఆర్ ఆర్ నిధులు రూ1.40 కోట్లతో సిసిరోడ్డు నిర్మాణం, ప్రాథమిక సహకార సంఘం తిమ్మాపూర్ పరిధిలో ఉన్న వెంకటాపూర్, పాసిగామ గ్రామాల్లో రూ.10 లక్షలతో చేపడుతున్న గోదాముల నిర్మాణానికి మంత్రి ఈశ్వర్ శంకుస్థాఫన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూనమల లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, దూరిశెట్టి వెంకటయ్య, సర్పంచ్ బోడ కుంటి రమేష్, రాందేని రమకోటయ్య, పిఏసిఎస్ చైర్మన్ గోలి రత్నాకర్, ఎంపిటిసి పెద్దూరి హారికభరత్, పోడేటి సత్తయ్య, రామచంద్రంగౌడ్, జూపాక కుమార్, మూగల సత్యం, అల్లం దేవక్క, అల్లం శంకరయ్య, అనిల్, పోడేటి రవి, తిరుమలచారి, శేఖర్, గాజుల నతీష్ తదితరులు పాల్గొన్నారు.

